


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY





# హంసవరంలో పారిశ్రామిక పార్కు

- రూ.8.02 కోట్లతో నిర్మించనున్న ఏపీఐఐసీ
- 20 చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు కేటాయించేలా నిర్మాణం
- జగ్గంపేట, పెద్దాపురం, పిఠాపురం, కాకినాడ రూరల్‌లో తుది దశలో నిర్మాణాలు
- వీటికి రూ.28 కోట్ల వరకు వ్యయం
- త్వరలో దీర్ఘకాలిక లీజుపై కేటాయింపులకు సన్నాహాలు

(కాకినాడ - ఆంధ్రజ్యోతి)

తుని నియోజకవర్గం హంసవరంలో పారిశ్రామిక పార్కు నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. చిన్న,మధ్యతరహా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అన్ని వసతులతో భవనాలు నిర్మించి లీజుపై కేటాయించేందుకు ఏపీఐఐసీ నిర్ణయించింది. ఈమేరకు రూ.8.02 కోట్లతో 20 వరకు కంపెనీలకు సరిపడేలా పారిశ్రామిక పార్కు నిర్మాణానికి టెండర్లు పిలిచింది. తొలుత భారీస్థాయి పారిశ్రామిక పార్కు నిర్మాణం కోసం ఏడెకరాల వరకు భూములు అవసరమని అధికారులు భావించారు. స్థల అన్వేషణ ప్రారంభించిన తర్వాత ఎక్కడా ఆ స్థాయిలో ప్రభుత్వ భూములు లేవని తేల్చారు. దీంతో హంసవరం రైల్వే లైన్‌కు సమీపంలో మూడెకరాల భూములను అనువుగా ఉన్నట్టు గుర్తించారు. వీటిలో పారిశ్రామిక పార్కు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ పచ్చజెండా ఊపారు. ఈనేపథ్యంలో రూ.8.02 కోట్లతో పారిశ్రామికపార్కు నిర్మాణానికి తాజాగా ఏపీఐఐసీ టెండర్లు పిలిచింది. ఎవరైనా కొత్త పెట్టుబడిదారులు కంపెనీల ఏర్పాటుకు ముందుకు వస్తే తక్షణమే ఇక్కడ లీజుకు తీసుకుని వెంటనే పని ప్రారంభించేలా ప్లగ్ అండ్ ప్లే సదుపాయలను ఏపీఐఐసీ సమకూర్చుతోంది. అందుకే టెండర్లలో భవనాల నిర్మాణంతోపాటు ఎలక్ట్రిఫికేషన్, ఫైర్‌ఫైటింగ్ సిస్టం ఏర్పాట్లతో అన్ని సదుపాయాలు కల్పించాలని నిబంధన విధించింది. ఇదిలాఉంటే పిఠాపురంలో 4.05 ఎకరాలు, కాకినాడ రూరల్‌లోని వాలకపూడిలో 2.99 ఎకరాలు, పెద్దాపురంలో 27 ఎకరాలు, జగ్గంపేటలో 5ఎకరాల్లో ఇప్పటికే ప్రారంభించిన పారిశ్రామిక పార్కుల్లో భవనాల నిర్మాణాలు దాదాపు చివరి దశకు వచ్చాయి. వీటిలో రూ.28 కోట్లతో పలు పరిశ్రమలకు అవసరమయ్యే రీతిలో భవనాల నిర్మాణాన్ని ఏపీఐఐసీ చేపట్టింది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు తక్కువ దీర్ఘకాలిక లీజుపై వీటిని త్వరలో కేటాయించనున్నారు.

## మహిళా... మాస్టార్లు

- మెగా డీఎస్సీలో అతివలదే హవా..
- సగానికిపైగా ఉపాధ్యాయ పోస్టులు వారి సొంతం



## శ్రీమతీ... అదుర్స్

నేడు భార్యను ప్రశంసించే రోజు

6

### మాకు సీట్లు కావాలి..



స్త్రీలకు మాత్రమే.. గతంలో ఆర్‌టీసీ బస్ ఎక్కితే ముందు వరుసలో కొన్ని సీట్లు వెనుక పెద్ద పెద్ద అక్షరాలతో కనిపించేవి.. మరి నేడు ఏ బస్‌లో చూసినా మహిళలే ఉంటున్నారు.. అన్ని సీట్లలో వాళ్లే కూర్చుంటున్నారు. అందుకే పురుషులకు మాత్రమే అని కొన్ని సీట్లకు బోర్డులు ఏర్పాటుచేయాలి.. ఓ ప్రయాణికుడి డిమాండ్ ఇది..

### అమ్మగారింటికి వెళ్లానంతే.!



ఓ భర్త మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వెళ్లాడు. భార్య కనిపించలేదు. కంగారుపడి ఇల్లంతా వెతికాడు. చివరికి ఫోన్ చేశాడు. మా అమ్మవాళ్ల ఇంటికి కూర ఇవ్వడానికి వచ్చానని అవతల నుంచి సమాధానం వచ్చింది. 10 కిలోమీటర్ల దూరం.. వారానికి ఐదుసార్లు ఇదే పని అని భర్త కాస్త కోపగించుకున్నాడు. బస్సు ఫ్రీయే కదా అని!.. భార్య సమాధానం విని భర్తకు దిమ్మతిరిగింది.

### అబ్బే ఏమీ చేయనండి...



రాజమహేంద్రవరంలోని ఓ గృహిణి ఈమధ్య ఉదయం భర్త ఆఫీసుకు వెళ్లగానే ఆమె కూడా ఇంటికి తాళం వేసి వెళ్లి.. సాయంత్రం ఇంటికి చేరుతోంది. కొద్దిరోజుల తర్వాత పక్కవాటా ఆవిడ పలకరించి ఏదైనా ఉద్యోగంలో చేరారా ఆరాతీసింది. అబ్బే నేనేమీ చేయనండి.. ఫ్రీ బస్ కదా.. తునిలో ఉన్న మా అమ్మగారింటికి వెళ్లి వస్తున్నానంతే.. ప్రశ్నించిన మహిళకు నోట మాట రాలేదు మరి..!

### పిలవడమే ఆలస్యం.. !

ఇటీవల కొవ్వూరులో ఒక ఇంట్లో ఒక వేడుక చేసుకున్నారు.. ఆ ఇంటావిడ.. అమ్మగారి ఊరెళ్లి వాళ్ల వీధిలో ఉన్నవాళ్లందరికీ ఫంక్షన్‌కు రావాలని చెప్పి వచ్చేసింది.. ఆ వీధిలోని మహిళలు ఒక్కరూ ఆగలేదు.. తెలిసినోళ్లు.. తెలియనోళ్లు యాభై మందిపైనే వచ్చి వెళ్లారు.. దాంతో ఆ ఇంటావిడకు ఏం చేయాలో పాలుపోలేదు..



**బస్టాండ్‌లో రెడీ..గా**

దూరప్రాంతాలకు ప్రయాణం చేసే మహిళలు..ఆర్టీసీ బస్టాండ్లలోనే అన్ని పనులు చేసుకుంటున్నారు.. శనివారం రాజమండ్రి ఆర్‌టీసీ బస్టాండ్‌లో ఒక మహిళ జుట్టు దువ్వుకుంటూ ఇలా కనిపించింది.

ఆదివారం.. ప్రత్యేకం

# ప్రయాణంలో.. పదనిసలు!



బస్..కిక్కిరిసి : రాజమండ్రి బస్టాండ్‌లో మహిళల పోటాపోటీ

మహిళల ఆర్థిక భరోసాకు ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణాలను తెచ్చింది. అయితే స్త్రీ శక్తికి .. ప్రగతిశక్తి వణికిపోతోంది.కొందరు పనులపై ఎక్కువగా ప్రయాణాలు చేస్తుండడం, అవసరం లేకపోయినా 'ఫ్రీయే కదా!' అనే ధోరణి అవలంభిస్తుండడంతో నిజంగా అవసరం ఉన్న మహిళలు నరకం చూస్తున్నారు. వృద్ధులు, పిల్లలు బెంబేలెత్తిపోతున్నారు. నిత్యం ఉద్యోగాలకు వెళ్లేవాళ్లు, విద్యార్థులు, రోజు వారీ అవసరాలపై తిరిగేవాళ్లు ఇబ్బంది పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో నెల రోజుల్లో లక్షలాది మంది మహిళలు ఉచితంపై ప్రయాణాలు సాగించారు. పథకం రాక మునుపుకంటే రెండింతలు పైనే మహిళలు ప్రయాణిస్తున్నారని తేలింది. పరిమితికి మించి ప్రయాణి కులు ఎక్కడం నిషేధమైనా ఆ నిబంధన బస్సెక్కింది. దీంతో బస్‌ల మైలేజీ లీటరు డీజిల్‌కు 5.50 కి.మీ నుంచి 5కి తగ్గింది. టైర్ల అరుగుదల వేగమైంది. ఇలా విభిన్నమైన పరిస్థితులు ఎదురవుతున్నాయి.

### కొత్త బస్సులు కావాలి

ఆర్టీసీలో కొత్త బస్సుల అవసరత కనిపిస్తోంది. తూర్పుగోదావరి, కాకినాడకు చేరో 50 కొత్త ఎలక్ట్రికల్ బస్సులు వస్తాయని చెబుతున్నారు. అవి ఫిబ్రవరికి వచ్చే అవకాశం ఉంది. జిల్లాకు 50 బస్సుల చొప్పున కొత్తవి కావాల్సిందే. తూర్పుగోదావరి జిల్లాలో 285, కాకినాడ 291, కోనసీ మలో 300 కలిపి 876 బస్సులు ఉండగా.. 600 వరకూ ఉచిత ప్రయాణాలకు తిరుగుతున్నాయి.

### బంధువుల ఇళ్లకు క్యూ

నగరాలు, పట్టణాలకు పరిసరాల్లో ఉన్న గ్రామాలకు చెందిన మహిళలు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. ఒకప్పుడు పెద్ద పెద్ద పనులు ఉంటేనే బస్సు ఎక్కే మహిళలు.. ఇప్పుడు చిన్నచిన్న అవసరాలకు, చిన్నచిన్న ఆనందాలకు బస్సులెక్కి పట్టణాలకు వస్తున్నారు. కొందరు బంధు వుల ఇళ్లకు క్యూకడుతున్నారు. మరి కొందరు షాపింగ్ చేస్తున్నారు.. ఇంకొందరు ఆలయాలకు వెళుతున్నారు.. ప్రతి బస్‌కి సుమారు 56 సీట్లు ఉంటాయి.. కానీ పలు రూట్లలో 100 నుంచి 120 మంది బస్సు ఎక్కుతున్నారు. దీంతో బస్ కిక్కిరిసిపోతోంది.

- స్త్రీ శక్తికి.. ప్రగతి శక్తి వణుకుతోంది
- అధిక బరువుతో ప్రయాణిస్తున్న బస్సులు
- తగ్గిపోయిన మైలేజీ.. పెరిగిన సమయం
- నిత్య ప్రయాణికులకు ఆపసోపాలు
- నెలలో.. హ్యాప్రీ ఖర్చు రూ.23 కోట్లు

### హ్యాప్రీగా తిరిగొస్తున్నారు!



పుణ్యక్షేత్రాలకు రోజురోజుకు భక్తుల రద్దీ పెరుగుతోంది. వాడపల్లి వేంకటేశ్వర స్వామిని ప్రతి శనివారం 50 వేల నుంచి 70 వేల మంది భక్తులు దర్శించుకుంటారు. వీరిలో మహిళా భక్తుల శాతమే అధికం. ఉచిత బస్ ద్వారా వాడపల్లి చేరుకుంటున్న మహిళలు మాడవీధుల్లో ప్రదక్షిణలు చేసి ఉచిత దర్శనం చేసుకుంటున్నారు. ఉచిత అన్నప్రసాదం స్వీకరించి మళ్లీ ఉచిత బస్సు ద్వారా మహిళలు తమ ఇళ్లకు చేరుకుంటున్నారు. అన్నవరం, అంతర్వేది, అయినవిల్లి, బిక్కవోలు లక్ష్మీగణపతి, పిఠాపురం పాదగయ క్షేత్రాలకు భక్తులు వెళుతున్నారు.



**డ్రైవర్‌గారు.. మీరు ఫ్రీ కదా!**

డ్రైవర్‌గారూ ఒకసారి మా అబ్బాయిని పట్టుకోండి.. బస్ ఎక్కిన తరువాత తీసుకుంటా.. శనివారం రద్దీగా ఉండడంతో రావులపాలెం బస్టాండ్‌లో ఒక మహిళ తన కుమారుడిని డ్రైవర్‌కు ఇచ్చి బస్సెక్కింది.

### ఇదీ ఆలోచించాల్సిందే!

ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకూ, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకూ పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగుల్లో రోజువారీ ప్రయాణికుల కోసం కొన్నింటిని కేటాయించినా లేదా ఆ సమయాల్లో మహిళ రద్దీ తక్కువగా ఉండేట్లు చూసినా ఉద్యోగినులు, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది.

### కండక్టర్లు, డ్రైవర్లకూ ఇబ్బందే..

మహిళా బస్సు ప్రయాణికులతో కండక్టర్లు, డ్రైవర్లకు ఇబ్బందులు తప్పడంలేదు. సీటు కోసం పోటీపడే క్రమంలో టికెట్ తీసుకోవడం మరిచిపోతున్నారు. కొంతమంది అవగాహన లేక ఆధార్‌కార్డు తెచ్చుకోకుండా కండక్టర్లతో వివాదానికి దిగుతున్నారు. ఇంకొందరు ఉచితమే కదా దానికి టికెట్ ఎందుకని గొడవ పడుతున్నారు. ఎక్కడైనా చిన్నచిన్న తగాదాలు కండక్టర్లకు తలనొప్పిగా మారుతున్నాయి.

### ఆలయాలకు వెళుతున్నాం..



మాది పశ్చిమగోదావరి జిల్లా మార్టేరు. కాకినాడలో 11 రోజులపాటు జరగనున్న శ్రీపీఠం మహాశక్తి యాగంకి మేమంతా రావడానికి ఉచిత బస్సు ఎంతో ఉపయోగపడుతుంది. ప్రతిరోజు గ్రూపుగా వచ్చి వెళుతున్నాం. చంద్రబాబునాయుడికి కృతజ్ఞతలు. - విజయలక్ష్మి, మార్టేరు



### వైజాగ్ నుంచి వాడపల్లి వచ్చాం..

విశాఖపట్నం కంచరపాలెం నుంచి వాడపల్లి వచ్చాం. ఇది నాల్గో శనివారం. తుని వరకూ బస్సులో వెళ్లి అక్కడి నుంచి అనకాపల్లి- విశాఖపట్నం వెళుతున్నాం.



### నెల ఖర్చు రూ.23 కోట్లు

| జిల్లా | ప్రయాణికులు | రాబడి | ఫ్రీ టిక్కెట్లు | ఫ్రీ..మొత్తం | ఆక్యుపెన్సీ |
|---|---|---|---|---|---|
| కాకినాడ | 34,46,175 | 20,23,54,098 | 21,18,454 | 7,68,36,103 | 61% |
| కోనసీమ | 35,66,319 | 18,46,74,118 | 22,51,745 | 6,86,52,333 | 63% |
| తూర్పు | 14,49,840 | 8,69,21,736 | 25,00,354 | 8,22,85,982 | 63% |
| ఉమ్మడి జిల్లా | 84,62,334 | 47,39,49,952 | 68,70,553 | 22,77,73,822 | 62% |

### ఇవీ మా ఇబ్బందులు..

**మాకు ఊపిరిసలపడంలేదు..**



మహిళలకు ఉచిత ప్రయాణంతో కొత్త కష్టాలు వచ్చిపడ్డాయి. మహిళలతో బస్‌లు నిండిపోవడంతో బస్‌లో తిరగడానికే కష్టంగా ఉంటుంది. బస్‌లో ఊపిరిసలపడం లేదు. ఐనా ఓపికగా సహకరిస్తున్నాం.
- ఎన్ఎస్ఎస్.రావు, కండక్టర్, రావులపాలెం

**దగ్గర దూరం వాళ్లే ఎక్కేస్తున్నారు..**



మా బస్ నిడదవోలు నుంచి కాకినాడకు వెళుతోంది. మా బస్సులో దగ్గర దూరం మహిళలు ఎక్కేస్తున్నారు. దీంతో దూర ప్రాంతాలకు ప్రయాణించేవారు ప్రత్యామ్నాయం చూసుకుంటున్నారు.
- సుధీర్, కండక్టర్, నిడదవోలు

**టిక్కెట్లు కొట్టి.. బస్‌లు నడపలేం..**



సింగిల్ క్రూ విధానంలో నడిపే బస్సులకు డ్రైవర్లకు టిమ్ ఇస్తున్నారు. ఒకవైపు మహిళలను బస్సులో ఎక్కించాలి, మరోవైపు టిక్కెట్లు కొట్టాలి. ఈ దశలో బస్సులు నడపడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం.
- దుర్గారావు, డ్రైవర్, ఏలేశ్వరం

**ఆధార్ ఒరిజినల్ తేవాలి..**



మహిళలు ఒరిజినల్ ఆధార్‌కార్డు తీసుకొస్తే సమయం కలిసొస్తుంది. కొంత మంది జిరాక్స్ మరికొంత మంది మొబైల్ ఫోన్‌లో తీసి చూపుతున్నారు. దీనివల్ల సమయం వృథా అవుతోంది.
- సత్యవతి, కండక్టర్, కాకినాడ

- రాజమహేంద్రవరం/ అర్బన్/ కొవ్వూరు/నిడదవోలు/ కాకినాడ కార్పొరేషన్/ పిఠాపురం/సామర్లకోట/ అత్రేయపురం/రావులపాలెం

### ఉప్పాడ తీరంలో కోత నివారణకు శాశ్వత పరిష్కారం : ఎంపీ

**రూ.323 కోట్లతో రక్షణ గోడ**

కలెక్టరేట్ (కాకినాడ), సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): సముద్ర అలల కారణంగా కోతకు గురవుతున్న ఉప్పాడ తీర ప్రాంతానికి త్వరలో శాశ్వత పరిష్కారం లభించనుందని కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాసు తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన వెలువరించారు. దీనిపై పలుమార్లు కేంద్ర హోంశాఖ ప్రతి నిధులను కలిసి అభ్యర్థించడంతోపాటు లోక్‌సభలో ప్రశ్నించామన్నారు. దీంతో ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలపై చర్చించేందుకు ఎన్‌డీఎంఏ రెండు పర్యాయాలు సమావేశాలు నిర్వహించి రూ.323 కోట్లతో రక్షణ గోడ నిర్మించడానికి ఆమోదం తెలిపిందన్నారు.



కలెక్టరేట్‌లో స్వచ్ఛాంధ్ర మొక్కలు నాటి నీరు పోస్తున్న డీఆర్వో

కలెక్టరేట్(కాకినాడ),సెప్టెంబరు20 (ఆంధ్రజ్యోతి): కాకినాడ కలెక్టరేట్లో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో గ్రీన్ ఏపీ కార్యక్రమం కింద మొక్కలు నాటి అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు మాట్లాడుతూ కలెక్టర్ షాన్‌మోహన్ పిలుపుమేరకు జిల్లా అంతటా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రను విజయవంతంగా నిర్వహించామన్నారు. కలెక్టరేట్ పరిపాలనాధికారి రామ్మోహనరావు, డ్వామా పీడీ వెంకటలక్ష్మి, వికాస పీడీ లచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

## బీచ్ దారి.. మారుతోంది!

**కొత్తపట్నం-సుబ్బంపేట మధ్య రూ.20 లక్షలతో సిమెంటు రోడ్డు**



కొత్తపల్లి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడ శివారు కొత్తపట్నం-సుబ్బంపేట మధ్య సిమెంటు రోడ్డు నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ శాఖ చర్యలు చేపట్టింది. తరచూ సముద్రంలో వచ్చే ఆటుపోట్లకు అలలు ఎగసిపడుతూ రోడ్డును ఛిద్రం చేస్తుంటాయి.సుమారు 100 మీటర్ల పొడవునా ప్రతిసారి రోడ్డు అలల ధాటికి పాడవుతుంది. తారు రోడ్డుకు ఎన్నిసార్లు మరమ్మతులు చేసినా కెరటాలు ఎగసిపడి రోడ్డుకు చిన్నపాటి రంధ్రం ఏర్పడుతుంది. అది కాస్తా పెద్దది కావడం, ఆ ప్రాంతమంతా బంటా గోతుల్లా మారడం పరిపాటి. సుమారు 100 మీటర్ల పొడవునా తారు రోడ్డుకు బదులు సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టాలని గత ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్‌వర్మ కూడా ప్రతిపాదించడం గమనార్హం. ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో కొత్తపట్నం-సుబ్బంపేట మధ్యలో బీచ్‌రోడ్డు పూర్తిగా అలల దాటికి కోతకు గురైంది. కోతను పరిశీలించడానికి విచ్చేసిన జనసేన ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్, జనసేన నాయకులు డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్ కొత్తపట్నం - సుబ్బంపేట మధ్య సిమెంటు రోడ్డు నిర్మాణం చేసి ఆయా గ్రామాల మధ్య రోడ్డును కెరటాల కోత నుంచి రక్షించవచ్చునని ఎమ్మెల్యే పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో అర్‌అండ్‌బీ శాఖ అధికారులు సిమెంటు రోడ్డు నిర్మాణానికి రూ.20 లక్షలతో ప్రతిపాదనలు చేయగా ఆమోదించారు. దీంతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించామని.. ఖరారు కాగానే పనులు ప్రారంభిస్తామని అర్‌అండ్‌బీ సిబ్బంది తెలిపారు.



### లేఖర్ల పెన్‌డౌన్

కాకినాడ సిటీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కాకినాడలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రెండో రోజు శనివారం దస్తావేజు లేఖర్లు నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రవేశపెట్టిన 2.0 విధానంలో తలెత్తుతున్న లోపాలను సరిదిద్దాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బీజే ప్రసాద్, నగర అధ్యక్షుడు చోడపునీడి గోవిందరావు, నగర కార్యదర్శి గీసాల శ్రీనివాసరావు, కోశాధికారి వీవీవీ సత్యనారాయణ, సీనియర్ నాయకులు జాడ అప్పలరాజు, పీఎస్ ప్రసాద్, గంగాపాత్రుకి కృష్ణ, గాయత్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




### సీసీ కెమెరాలు అందజేత

కాకినాడ క్రైం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలను బహూకరించిన మణప్పురం ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకమని ఎస్పీ బిందు మాధవ్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం మణప్పురం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.4.40 లక్షలతో కొనుగోలు చేసిన 46 సీసీ కెమెరాలను ఎస్పీకి అందించారు.సీసీ కెమెరాలను ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలోని పోలీస్‌స్టేషన్లకు ఇస్తామన్నారు.కార్యక్రమంలో ఏఎస్పీ ఏఆర్ జి.శ్రీనివాస్,ఎస్‌బీ డీఎస్పీ సత్యనారాయణ, పెద్దాపురం, ప్రత్తిపాడు డీఎస్పీలు పాల్గొన్నారు.






కాకినాడ జగన్నాథపురంలో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా ప్రత్యేకాధికారి వీరపాండ్యన్, కలెక్టర్ షాన్‌మోహన్, ఎమ్మెల్యే కొండబాబు, ఎమ్మెల్సీ పద్మశ్రీ తదితరులు .. పక్కన మొక్క నాటుతున్న దృశ్యం

### పచ్చదనం-పరిశుభ్రతతో

## 'గ్రీన్ కాకినాడ' లక్ష్యాన్ని సాధించవచ్చు

**జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్**

కాకినాడసిటీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ పచ్చదనం- పరిశుభ్రత పాటించడం ద్వారా గ్రీన్ కాకినాడ లక్ష్యాన్ని సాధించవచ్చని కాకినాడ జిల్లా ప్రత్యేకాధికారి జి.వీరపాండ్యన్ పేర్కొన్నారు. శనివారం జగన్నాథపురం 17వడివిజన్ గాంధీ సెంటినరీ కూడలి వద్ద నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి జిల్లా ప్రత్యేకాధికారి వీరపాండ్యన్, కలెక్టర్ షాన్‌మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలెక్టర్ స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రీన్ ఏపీ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ప్రత్యేకాధికారి వీరపాండ్యన్ మాట్లాడుతూ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడుతూ ఈ వారం 'గ్రీన్ ఏపీ-అటవీకరణ ద్వారా పచ్చదనాన్ని ప్రోత్సహించండి' నినాదంతో స్వచ్ఛాంధ్ర నిర్వహించామన్నారు. ఎమ్మెల్సీ పద్మశ్రీ, ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ గ్రీన్ కాకినాడ సాధనకు ప్రజలందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ బి.ప్రియంవద, అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, ఉప కమిషనరు కె.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



సండే స్పెషల్‌గా తాను ప్రేమతో వండిన మటన్ బిర్యానీని రాఘవ ఎంతో ఆబగా తింటున్నాడు. భార్య సుహాసిని మనసు ఆనందంతో ఉప్పొంగిపోయింది. తన వంట భర్తకు నచ్చితే భార్యకు పండగే. భర్త భోజనం చేస్తుంటే సుహాసిని దేనికోసమో ఆత్రంగా ఎదురుచూస్తున్నట్టు ఆమె కనులు స్పష్టంగా చెబుతున్నాయి... భోజనం ముగించి హాలులో కూర్చున్న భర్త ఏదో మాట్లాడాలని సుహాసిని ఆశిస్తోంది...




ఆ రోజు తమ పెళ్లి రోజు. ఎంతో ముచ్చటపడి కొనుక్కున్న గులాబీ రంగు చీర కట్టుకుని, నల్లతాచులా నిగనిగలాడుతున్న వాలు జడలో తెల్లని మల్లెలతో భర్త కోసం ఎదురుచూస్తోంది ఆకాంక్ష. భర్త అనిరుధ్ వచ్చాడు. అతనికి స్వాగతం పలికి కాఫీ ఇచ్చింది. దేనికోసమో ఆకాంక్ష భర్త వెనకాలే పచార్లు చేస్తోంది. అనిరుధ్ ఇదేమీ పట్టించుకోకుండా తన పనులు కానిచ్చుకుంటున్నాడు. ఆకాంక్ష హృదయంలో ఏదో అసంతృప్తి.



కట్ చేస్తే పొలంలో పని చేసుకుంటున్న రామయ్యకు భార్య సీతామహాలక్ష్మి భోజనం తీసుకెళ్లింది. కోడికూర ఎలా ఉంది' అని భర్తను ప్రశ్నించింది భార్య. 'లక్ష్మీ నీచేతితో ఏమి వండినా అమృతమే. కోడికూర అదిరిపోయింది.' అంటూ రామయ్య భార్యను ఆకాశానికెత్తేశాడు. సీతామహాలక్ష్మి ఆనందానికి అవధుల్లేవు.

రాఘవ, అనిరుధ్ విషయంలో ఏం జరిగింది. నిజానికి రాఘవకు భార్య మటన్ బిర్యానీ ఎంతగానో నచ్చింది. అనిరుధ్‌కు గులాబీరంగు చీరలో భార్య స్వప్నసుందరిలా సాక్షాత్కరించింది. లోలోపల వారిద్దరూ భార్యలను ఎంతగానో మెచ్చుకున్నారు. అయితే ఆ విషయాన్ని బయటకు చెప్పేందుకు అహం అడ్డుగా నిలిచింది. అయితే ఈ రెండు సందర్భాల్లోనూ భార్యలు మాత్రం ఎంతో అసంతృప్తికి లోనయ్యారన్నది వాస్తవం.



# శ్రీమతీ... అదుర్స్

(ఉప్పలగుప్తం-ఆంధ్రజ్యోతి)

అప్పటివరకు అమ్మ, నాన్న, అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములే ప్రపంచంగా జీవించిన ఆడది వివాహ బంధంతో మరో ప్రపంచంలోకి అడుగుపెడుతుంది. అక్కడ తనకు అంతా అపరిచితులే. భర్త మాత్రమే తన ప్రపంచం. అత్తవారి ఇంట్లో ఎవరు ఎలా ఉన్నా భర్త ప్రవర్తన తనకు అనుకూలంగా ఉంటే చాలనుకుంటుంది భార్య. తాను చేసే ప్రతి పనినీ భర్త మెచ్చుకోవాలని కోరుకుంటుంది. భర్త ఇష్టాలను తెలుసుకుని మసలుకుంటుంది. అయితే చాలా మంది భర్తలు మాత్రం భార్య పనులు నచ్చకపోతే శివతాండవం చేస్తారు. నచ్చితే మౌనమునులవుతారు. మౌనమెందుకండీ?? దోసె అదిరిందోయ్ అని భార్యను ప్రశంసించి చూడండి. రోజూ రుచికరమైన టిఫిన్లు మీ నోటికందుతాయి. బాగుంటే మెచ్చుకోవడం గొప్ప కాదండోయ్! నచ్చనప్పుడూ ప్రశంసించి భార్య హృదయాన్ని దోచుకోవచ్చు. వంకాయ కూరలో కారం ఎక్కువయ్యింది. 'కూర ఎలా ఉంది' అని భార్య అడిగితే బాగుందంటూనే లోపాన్ని ఎత్తి చూపొచ్చు. వంకాయ కూర అదిరింది శ్రీమతీ!! కొంచెం కారం తగ్గించి ఉంటే ఇంకా అదుర్స్ అని చూడండి. ఆ తర్వాత అన్నికూరలూ మీకు నచ్చేలా తయారవుతాయి. రోజూ ఏదో సందర్భంలో ఏదో ఒకలా భార్యపై ప్రశంసల జల్లు కురిపించి చూడండి. మీ దాంపత్య జీవితంలో ఆనందం వర్షిస్తుంది.

ప్రత్యక్షంగా కాకుండా పరోక్షంలోనూ భార్యను ప్రశంసించవచ్చండీ. మా రాధ కాఫీ పెడితే అమృతమేనండీ అని మీ బంధువుల సమక్షంలో అన్నారనుకోండి. ఆ సమాచారం అలాఅలా మీ శ్రీమతికి చేరిందనుకోండి. ఇంకేముంది ఆ రోజు మీకు అన్నీ శుభ శకునములే. మరి ఇంకెందుకు ఆలస్యం?? భార్యను ప్రశంసించడం మొదలుపెట్టండి. అన్నట్టు ఈ రోజు భార్యలను ప్రశంసించే రోజంట. అందుకే ఈరోజే మీలో సగాన్ని మెచ్చుకోండి. అంటే మిమ్మల్ని మీరే మెచ్చుకుంటున్నారన్న మాట.




(సెప్టెంబరు 3వ ఆదివారం: భార్యలను ప్రశంసించే రోజు సందర్భంగా)

# మహిళా... మాస్టార్లు

ఒకప్పుడు మహిళలంటే వంటింటి కుందేళ్లు అనేవారు.. నేడు అన్నింటా అతివలదే హవా!. అన్ని రంగాల్లోనూ తమదే పై చేయి అంటున్నారు. ఆటైనా... పాటైనా.. పోటీ పరీక్షలైనా.. ఆకాశమే హద్దు.. అవకాశం వదలొద్దు అన్న రీతిలో ప్రతిభ చూపుతున్నారు. ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో మగవారికి దీటుగా సత్తా చాటుతున్నారు.



మెగా డీఎస్సీలో అతివలదే హవా

సగానికిపైగా ఉపాధ్యాయ పోస్టులు వారి సొంతం

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

ఈ ఏడాది విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కాకినాడ జిల్లాకు చెందిన ఓ బాలిక 600కి 600 మార్కులతో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. గతంలో ఎవరూ సాధించలేని ఘనతను ఆమె సాధించింది. ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగాల్లోనూ మహిళలు పలు ఉద్యోగాలు సాధించి శభాష్ అనిపించుకున్నారు. ఇక తాజాగా విడుదలైన మెగా డీఎస్సీ-2025 ఫలితాల్లో తమకు తిరుగులేదని నిరూపించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు కేటాయించిన పోస్టుల్లో సుమారు 50 శాతానికిపైగా ఉద్యోగాలను అతివలే సంపాదించారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా ఈసారి డీఎస్సీకి దరఖాస్తులు వెల్లువెత్తాయి. అన్ని మేనేజ్‌మెంట్లకు కలిపి 1241 పోస్టులు ఉండగా 63,004 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో పోస్టుకు 50 దరఖాస్తులు రావడంతో అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. అయితే ఈసారి పురుషుల కన్నా మహిళలే దరఖాస్తు నమోదులో ముందున్నారు. మొత్తం 38,617 మంది పరీక్షలు రాశారు. ఏజెన్సీ ప్రాంతానికి సంబంధించి 111 పోస్టులకు పరీక్షలు నిర్వహించారు.



కాకినాడ జిల్లా చేబ్రోలులోని ఆదర్శ ఇంజినీరింగ్ కళాశాలలో ఇటీవల జరిగిన మెగా డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు వచ్చిన మహిళా అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు

వారితో కలిపి మొత్తం 1349 పోస్టులకు నిర్వహించిన డీఎస్సీ లో మహిళలు ప్రతిభ కనబరిచి ముందంజలో నిలిచారు. స్కూల్ అసిస్టెంట్లు, ఎస్‌జీటీ, టీజీటీ, పీజీటీ తదితర పోస్టులకు పురుషులతో సమానంగా మహిళా అభ్యర్థులు పోటీ పడ్డారు. తుది జాబితాకు ఎంపికైన వారిలో 654 మంది అంటే 48.4 శాతం మంది పురుషులు ఉండగా.. 695 (51.6 శాతం) మంది మహిళలు ఉన్నారు. ఇందులో గవర్నమెంట్/లోకల్ బాడీస్‌కు పురుష అభ్యర్థులు 540 మంది కాగా మహిళా అభ్యర్థులు 490 మంది ఎంపికయ్యారు. మున్సిపల్ స్కూల్స్‌కు పురుష అభ్యర్థులు 31, మహిళా అభ్యర్థులు 41 మంది, మున్సిపల్ కార్పొరేషన్‌కు పురుషులు 50 మంది, మహిళలు 85 మంది, ట్రైబల్ వెల్ఫేర్ (ఆశ్రమ) పాఠశాలలకు సంబంధించి 33 మంది పురుష ఉపాధ్యాయులు, 79 మంది మహిళా ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. పురుషుల కంటే మహిళలు సుమారు 41 మంది అధికంగా ఉద్యోగాలు సంపాదించారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన పురుష, మహిళా అభ్యర్థుల వివరాలు ఇవీ..

| సబ్జెక్టు | పురుషులు | మహిళలు | మొత్తం |
|---|---|---|---|
| ఎస్‌ఏ (తెలుగు) | 23 | 35 | 58 |
| ఎస్‌ఏ (ఇంగ్లిష్) | 50 | 45 | 95 |
| ఎస్‌ఏ (హిందీ) | 12 | 66 | 78 |
| ఎస్‌ఏ (బయాలజీ) | 45 | 62 | 107 |
| ఎస్‌ఏ (ఫిజికల్ సైన్స్) | 55 | 19 | 74 |
| ఎస్‌ఏ (గణితం) | 44 | 20 | 64 |
| ఎస్‌ఏ (సోషల్ స్టడీస్) | 84 | 48 | 132 |
| ఎస్‌ఏ (పీఈటీ) | 142 | 69 | 211 |
| సంస్కృతం | 3 | 2 | 5 |
| ఎస్‌జీటీ (మైదానం) | 167 | 254 | 421 |
| ఎస్‌జీటీ (మన్యం) | 28 | 76 | 104 |

# సముద్ర తీరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి




కార్యక్రమంలో మాట్లాడుతున్న రత్నేష్‌కుమార్

- ఓఎన్‌జీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అసెట్ మేనేజర్ రత్నేష్‌కుమార్
- కాకినాడ ఎన్టీఆర్ బీచ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు

సర్పవరం జంక్షన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వస్తువుల వాడకానికి దూరంగా ఉండాలని, సందర్శకులకు ఆహ్లాదాన్నందించే సముద్ర తీరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఓఎన్‌జీసీ (ఈవోఏ, హెచ్‌బీటీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అసెట్ మేనేజర్ రత్నేష్‌కుమార్ కోరారు. అంతర్జాతీయ తీర ప్రాంత శుభ్రత దినోత్సవం సందర్భంగా ఓఎన్‌జీసీ, ఇండియన్ కోస్ట్‌గార్డు, రిలయన్స్, కాకినాడ సీపోర్ట్సు లిమిటెడ్, కోస్టల్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం కాకినాడ రూరల్ సూర్యారావుపేట ఎన్టీఆర్ బీచ్‌లో తీర ప్రాంత శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహ్లాదాన్ని అందించే సముద్రతీరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. సముద్ర పర్యావరణాన్ని కాపాడుకునేందుకు బీచ్‌లో ఎటువంటి ప్లాస్టిక్ వ్యర్థాలు వేయరాదన్నారు. సముద్ర పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఐక్యరాజ్యసమితి (యూఎన్‌ఈపీ), దక్షిణాసియా సహకార పర్యావరణ కార్యక్రమం (ఎస్‌ఏసీఈపీ)ల ఆధ్వర్యంలో ఏటా సెప్టెంబరు 3వ శనివారం ప్రపంచ వ్యాప్తంగా బీచ్ క్లీనప్ డే కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతోందన్నారు. బీచ్‌లో ప్లాస్టిక్ తదితర వ్యర్థాలు కలుషితం కావడంతో తీర ప్రాంత పర్యావరణ వ్యవస్థలోని సముద్ర జీవులు,మానవ ఆరోగ్యం, ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావాన్ని విద్యార్థులకు తెలియజేసేందుకు స్థానికంగా ఉన్న ఎన్‌జీవోలు, విద్యాసంస్థలు, యువతతో కలసి ఏటా తీర ప్రాంత శుభ్రత కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సుమారు బీచ్‌లో 3గంటల సేపు బీచ్‌లో పేరుకుపోయిన సుమారు 1000 కిలోల ప్లాస్టిక్, చెత్తా వ్యర్థాలను సేకరించి, మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బందికి అప్పగించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎన్‌ఎస్‌ఎస్, మున్సిపల్ కార్పొరేషన్, పలు కాలేజీల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



తీరంలో వ్యర్థాలను తొలగిస్తున్న దృశ్యం




ఇంటర్నేషనల్ కోస్టల్ క్లీనప్ డే సందర్భంగా సముద్ర తీరాన్ని పరిశుభ్రంగా ఉంచుదామంటూ శనివారం కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం సూర్యారావుపేటలోని ఎన్టీఆర్ బీచ్‌లో రూపొందించిన సైకత శిల్పం. -సర్పవరం జంక్షన్(ఆంధ్రజ్యోతి).

## 80 కిలోలు..రూ.50 వేలు

జాలరి వలకు చిక్కిన రెండు సొరలు



వలకు చిక్కిన సొర చేపలు

కాకినాడలోని కుంభాభిషేకం ఫిషింగ్ హార్బర్ వద్ద ఒక మత్స్యకారుడి వలకు రెండు భారీ సొర చేపలు చిక్కాయి. ఒక్కొక్క చేప 40 కిలోలు బరువున్న ఈ చేపలు రెండు రూ.50 వేలు ధర పలకడంతో ఆ మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు. సొర చేపలకు డిమాండ్ ఉంటుందని మత్స్యకారులు చెప్పారు.
-కార్పొరేషన్(కాకినాడ)/ఆంధ్రజ్యోతి.

# లాకుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



చొప్పెల్ల లాకులను పరిశీలిస్తున్న సునీల్‌కుమార్ తదితరులు

నీటిపారుదల శాఖ ప్రాజెక్టు చైర్మన్ సునీల్‌కుమార్

ఆలమూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): నీటిపారుదల వ్యవస్థలో కీలకంగా ఉన్న లాకుల వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక దృష్టి సారించినట్టు నీటిపారుదల శాఖ ప్రాజెక్టు రాష్ట్ర చైర్మన్ సునీల్‌కుమార్, వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆలమూరు మండలం చొప్పెల్ల వద్ద కోరంగి కాలువపై ఉన్న ప్రధాన లాకులను శనివారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం నీటిపారుదల వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల లాకులు దెబ్బతిన్నాయని, దీంతో ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయన్నారు. వాటిని అభివృద్ధి చేసి నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరచి రైతులకు ఇబ్బందులు లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్, సుధాకరరెడ్డిలను ఆలమూరు డీసీ చైర్మన్ మెర్ల గోపాలస్వామి సత్కరించారు. అనంతరం లాకుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని వినతిపత్రం అందించారు.

**1.04లక్షల ఎకరాలకు సాగునీరు: ఈఈ**

ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి వచ్చే నీటిని అదుపు చేసి పంట కాలువకు సాగునీరందించే చొప్పెల్ల ప్రధాన లాకుల ద్వారా 1,04,934 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్టు ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వీవీ రామకృష్ణ తెలిపారు. లాకుల సందర్శనకు ప్రాజెక్టు టీంతో పాటు వచ్చిన ఆయన కొద్దిసేపు స్థానిక విలేకర్లతో మాట్లాడారు. రెండో పంటకు 94,500 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. మొదటి పంటకు రోజుకు 1000 నుంచి 1300 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామని, అలాగే రెండో పంటకు 1600 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్టు రామకృష్ణ చెప్పారు. ప్రస్తుతం లాకుల గేట్లు బాగా దెబ్బతిన్నాయని తక్షణం మరమ్మతులు చేపట్టాలని పేర్కొన్నారు.

# భక్తవత్సల గోవిందా..గోవిందా

వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

ఆదాయం రూ.61.08 లక్షలు

ఆత్రేయపురం, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం జోరువానను సైతం లెక్కచేయ్యకుండా అశేష భక్తజనం తిరువీధుల్లో ప్రదక్షిణలు నిర్వహించుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయార్చకులు సుప్రభాతసేవ, నీరాజన మంత్రపుష్పం, ఐశ్వర్యలక్ష్మి హోమం, బాలభోగం కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి తిరువీధుల్లో ఏడు ప్రదక్షిణలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భారీ లైన్లలో స్వామివారిని దర్శించుకుని తులభారాలు, కానుకలు సమర్పించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. రాత్రి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ సేవల ద్వారా స్వామి వారి ఆదాయం రూ.61.08 లక్షలు లభించినట్టు ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.



వాడపల్లి వేంకటేశ్వరస్వామి



వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ

## ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగి వైరు చోరీ

బిక్కవోలు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): తన పొలంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగి వైరు చోరీకి గురైందని బలభద్రపురానికి చెందిన సబ్బెళ్ల బులివెంకటరెడ్డి శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్‌ఐ వి.రవి చంద్రకుమార్ వివరాల ప్రకారం..బులివెంకటరెడ్డికి బిక్కవోలు-నల్లమిల్లి రోడ్డులో పామాయిల్ తోట ఉంది. దానిలోని ట్రాన్స్‌ఫార్మర్ నుంచి రాగి వైరు దొంగిలించారని పక్క రైతు శనివారం ఉదయం ఫోన్ చేయడంతో ఆయన వెళ్లి పరిశీలించి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామన్నారు.

# పంచాయతీలు సొంత ఆదాయాన్ని పెంచుకోవాలి: జడ్పీ చైర్మన్

కాకినాడ సిటీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రతి పంచాయతీ సొంత ఆదాయాన్ని పెంచుకోవాలని, ప్రభుత్వ గ్రాంట్లపై ఆధారపడకుండా ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు సూచించారు. కాకినాడలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీలు సొంత ఆదాయ వనరులను పెంచుకునే అంశంపై ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో ఆఖరి రోజు శనివారం వేణుగోపాలరావు పాల్గొని ప్రసంగించారు. జడ్పీ సీఈవో వీవీఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను త్వరగా చేరుకునేందుకు మరింత సొంత ఆదాయ వనరులను పెంచుకునే అంశంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలన్నారు. భవిష్యత్తులో జరిగే మండల స్థాయి శిక్షణలు ఇదే విధంగా విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాల నుంచి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ వేణు, సీఈవో లక్ష్మణరావు

# భక్తుల రద్దీకి అనుగుణంగా అదనపు బందోబస్తు

- కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్
- రమణయ్యపేటలో మహాశక్తి యాగం ప్రాంగణం పరిశీలన

సర్పవరం జంక్షన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ రమణయ్యపేటలో ఈ నెల 22 నుంచి అక్టోబరు 3 వరకు జరిగే మహాశక్తి యాగం బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ జి.బిందుమాధవ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల రద్దీకి అనుగుణంగా అదనపు బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళా భక్తుల భద్రత కోసం ప్రత్యేకంగా మహిళా కానిస్టేబుళ్లను నియమిస్తున్నామన్నారు. ముఖ్య ప్రదేశాల్లో సీసీ కెమెరాలు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ట్రాఫిక్ జామ్ లేకుండా వివిధ మార్గాల్లో ట్రాఫిక్ డైవర్షన్ ఉంటుందన్నారు.అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ ఎక్విప్‌మెంట్ అందుబాటులో ఉంచుతామన్నారు. అన్నప్రసాదం, ప్రవేశద్వారం వద్ద తోపులాటలు జరక్కుండా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, శ్రీపీఠం వలంటీర్లతో సమన్వయం చేసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. యాగ ప్రాంగణాన్ని పరిశీలించి పోలీసులు, నిర్వాహకులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట ఎస్‌డీపీవో, పలువురు సీఐలు, ఎస్‌ఐలు, శ్రీపీఠం ప్రతినిధులు వున్నారు.



మహాశక్తి యాగం ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

# 'స్మార్ట్'గా మారండి...

● స్మార్ట్ రేషన్ కార్డు అందుకోవడానికి సులువైన మార్గం
● జాడ చెప్పేందుకు గూగుల్ సిద్ధం



అమలాపురం రూరల్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రేషన్ అక్రమాలకు చెక్ పెడుతూ ఆధునిక సాంకేతికతకు క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ కార్డుల పంపిణీ చేపట్టింది. వాటిని జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాలు, చౌకధరల దుకాణాల వారీగా ఇంటింటికీ పంపిణీ కార్యక్రమం శరవేగంగా చేపట్టారు. అయితే ఇంత వరకు మీకు స్మార్ట్ రేషన్ కార్డు అందలేదా? ఆందోళన వద్దు. నేటికి స్మార్ట్ రేషన్‌కార్డులు ఎక్కడ ఉన్నాయో తెలియక ఎందరో తికమక పడుతున్నారు. అందువల్ల మీ రేషన్ కార్డు ఎక్కడ ఉందో మీ ఇంటి నుంచే తీసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. దీని కోసం సెల్‌ఫోన్ తీసుకుని గూగుల్‌లోకి వెళితే చాలు. రేషన్‌కార్డు ఏ ప్రాంతంలోని ఏ నంబరు చౌకధరల దుకాణంలో ఉన్నదీ, సచివాలయ పరిధి ఎవరికి వారే సులువుగా తెలుసుకునేలా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. స్మార్ట్‌ఫోన్, ట్యాబ్, ల్యాప్‌టాప్, కంప్యూటర్లలో గూగుల్ సెర్చ్‌లోకి వెళ్లి ఏపీఈపీడీఎస్1 అనే టైప్ చేయాలి. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ డిపార్టుమెంట్ ఆఫ్ కన్జ్యూమర్స్ ఎఫైర్స్ అనే విండో ఓపెన్ అవుతుంది. అక్కడ డాష్ బోర్డు అన్న విండో అనే ఆంగ్ల అక్షరాలపై క్లిక్ చేయాలి. వెంటనే రైస్‌కార్డు సెర్చ్ అనే ఆప్షన్ వస్తుంది. దీనిపై మీ పాత రైసుకార్డు నంబరును ఎంటర్ చేయగానే స్మార్ట్‌కార్డు ఏ సచివాలయం రేషన్ డిపోలో ఉందో సంబంధిత వివరాలు చూపిస్తుంది. తద్వారా అక్కడకు వెళ్లి సులువుగా స్మార్ట్‌రేషన్ కార్డులను పొందవచ్చు.

# కుయుగూరులో రైల్వేస్టేషన్

● రూటు మారిన మల్కన్‌గిరి పాండురంగాపురం రైల్వేలైన్
● ఒడిస్సాలో చురుగ్గా భూ సేకరణ పనులు ● ఎకరాకు రూ.10 లక్షల చెల్లింపులు



కూనవరంలో భూ నాణ్యత పరీక్ష చేస్తున్న రైల్వే లైన్ టెండరు సిబ్బంది (ఫైల్)

చింతూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మల్కనగిరి టూ పాండురంగాపురం రైల్వేలైన్ రూట్ మారనుంది. ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజుజిల్లా చింతూరు మండలం, కుయుగూరులో రైల్వేస్టేషను ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని ఒడిస్సా రాష్ట్రం మల్కనగిరి జిల్లా భూసేకరణ అధికారి ఓ అభ్యర్థనలో భాగంగా గ్రీవెన్సులో ధ్రువీకరించారు. దీంతో మల్కన్‌గిరి టూ పాండురంగాపురం బ్రాడ్‌గేజ్ లైన్ ఇప్పటివరకు అనుకున్నట్లు కాకుండా రూటు మారనున్నట్లు స్పష్టమవుతోంది. ఒడిస్సాలోని మల్కనగిరి నుంచి వయా మన రాష్ట్రంలోని విలీన మండలాల మీదుగా తెలంగాణలోని పాండురంగాపురం వరకు నూతన రైల్వేలైన్ ఏర్పాటుకు గతేడాది ఆగస్టులోనే కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి గతిశెట్టి మాస్టర్‌ప్లాన్ పథకంలో భాగంగా ఈ నూతన లైన్‌ని త్వరితగతిన పూర్తి చేయాలన్న దృక్పథంతో కేంద్ర ప్రభుత్వం పనులు వేగవంతం చేసింది. ఇందులోభాగంగా ఒడిస్సాలోని మల్కనగిరి నుంచి తెలంగాణలోని పాండురంగాపురం వరకు 173.61 కి.మీ మేర నూతన లైన్ ఏర్పాటుకు రూ.3,592 కోట్ల నిధులు కేటాయించారు. వాస్తవానికి ఈ లైన్ ఏర్పాటుకు 2023 లోనే ఎఫ్‌ఎల్‌ఎస్ (ఫైనల్ లోకేషన్ సర్వే) పూర్తయింది. తాజాగా ఒడిస్సాలోని మల్కన్‌గిరి జిల్లాలో భూసేకరణ పనులు సంబంధిత శాఖలకు అప్పగించడం, ఆమేరకు భూనిర్వాసితులకు ఎకరాకు రూ.10లక్షల వంతున నష్ట పరిహారం చెల్లింపులు కూడా చక చకా జరుగుతున్నాయి. ఇదిలావుండగా గతంలో ఈ లైన్ చింతూరు మండలం కన్నాపురం (సరివెల), కూనవరం మండలం కూటూరుగట్టు, పల్లూరు అక్కడి నుంచి ఎటపాక మండలంలోని నందిగామ మీదుగా తెలంగాణలోని భద్రాచలం చేరుకునేందుకు సర్వే చేశారు. అదే దశలో కన్నాపురం, కూటూరుగట్టు, పల్లూరు, నంది గామలలో రైల్వేస్టేషన్ల ఏర్పాటు దాదాపు ఖరారైంది. తాజాగా చింతూరు మండలంలోని కుయుగూరు, కూనవరం మండలంలోని సీతారామపురం, భీమవరం మీదుగా రాజుపేట(భద్రాచలం) అక్కడి నుంచి పాండురంగాపురం చేరుకొనే దిశగా లైన్ మార్పు చేశారు. ఈ మార్పు నేపథ్యంలో కుయుగూరు, సీతారామపురం, భీమవరం, రాజుపేటలలో రైల్వే స్టేషన్ల ఏర్పాటుకు కసరత్తు జరుగుతోంది. ఇందులోభాగంగా త్వరలోనే విలీన మండలాల్లో భూసేకరణ పనులు చేపట్టనున్నారు. మొత్తంమీద ఈ ఏడాది డిసెంబరు చివరి కల్లా మూడు రాష్ట్రాల్లో భూసేకరణ పనులు పూర్తిచేయాలన్న లక్ష్యంతో చర్యలు వేగవంతమయ్యాయి. 2026 జనవరి నుంచి లైన్‌కు చెందిన క్షేత్ర స్థాయి పనులకు శ్రీకారం చుట్టే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు.




పాండురంగాపురం రైల్వేస్టేషన్

# కుటుంబాన్ని వేధిస్తూ రోడ్డున పడేశారు

తనను, తన కుటుంబాన్ని కొందరు ఆటో యూనియన్ నాయకులు వేధిస్తూ రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ పిఠాపురంలో ఆటో డ్రైవర్ కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళనకు దిగారు. పెట్రోల్ పోసుకుని మేడ ఎక్కి దూకేసి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు.

● మేడ ఎక్కి పెట్రోల్ పోసుకుని కుటుంబంతో ఆటోడ్రైవర్ ఆందోళన
● తనకు న్యాయం చేయాలని డిమాండ్



మూడు అంతస్తుల మేడ ఎక్కిన ఆటోడ్రైవర్ దుర్గాప్రసాద్

పిఠాపురం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కాకినాడజిల్లా పిఠాపురంలోని శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానం ఆటో యూనియన్ సభ్యులుగా ఉన్న ఆటో డ్రైవర్ గుండు దుర్గాప్రసాద్, అతని తండ్రి ఏడుకొండలును ఏడాదిన్నర క్రితం యూనియన్ సభ్యత్వం నుంచి తొలగించారు. తమను అన్యాయంగా యూనియన్ నుంచి తొలగించడమేగాక ఊరు వదిలి వెళ్లిపోయినా వేధిస్తున్నారని, దీంతో తాము ఉపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తూ దుర్గాప్రసాద్ తన కుటుంబసభ్యులతో కలిసి మహాసంస్థానంవద్ద ఆందోళనకు దిగాడు. తనపై వేధింపులకు పాల్పడుతున్న ఆటో యూనియన్ నేతలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. రాజకీయ నాయకులు, అధికారులు వద్దకు వెళ్లినా ఎవరూ పట్టించుకోలేదని తెలిపారు. దీంతో తమకు చావే గతి అంటూ వంటిపై పెట్రోల్ పోసుకున్నాడు. ఆ తర్వాత మేడ ఎక్కి దూకేస్తానని హల్‌చల్ చేశాడు. తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది. తనకు జీవనోపాధి కోల్పోయేలా చేసిన ఆటో యూనియన్ ప్రతినిధులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమయంలో పోలీసులు, దళిత నాయకుడు ఖండవిల్లి సుబ్బారావు వచ్చి తాము సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో దుర్గాప్రసాద్, అతని కుటుంబసభ్యులు ఆందోళన విరమించారు.



పిఠాపురంలో కుటుంబసభ్యులతో ఆందోళన నిర్వహిస్తున్న ఆటోడ్రైవర్ దుర్గాప్రసాద్, సమస్య పరిష్కరిస్తామని చెబుతున్న పోలీసులు, దళిత నాయకులు

# సుద్దగడ్డ కాలువలో ముంచి నన్ను చంపబోయాడు

సుద్దగడ్డ కాలువలో తనను ముంచి చంపబోతే అక్కడ కాలువ దాటేందుకు రైతులు ఏర్పాటు చేసుకున్న తాడు పట్టుకుని బతికి బయటపడ్డాను. అదే సమయంలో కారు రావడం, లైట్లు మా మీదకు రావడంతో ఒక్కసారిగా పట్టు సడలించాడు. బతికానురా దేవుడా అనుకుంటూ పరుగెత్తి గొల్లప్రోలు చేరుకున్నాను. పిల్లలు అనాథలవుతారు. నీకు కావలిస్తే మరో రూ.2లక్షలు అప్పు ఇప్పిస్తానని చెప్పినా కనికరించలేదు అంటూ జంట హత్యల కేసులో నిందితుడిగా ఉన్న రంపం గంగాధర్ నుంచి తృటిలో చావు నుంచి తప్పించుకున్న కుంపట్ల సూరిబాబు(బాబ్జి) నాటి సంఘటనలను తెలిపారు. ఆయన 16వ తేదీ రాత్రి జరిగిన సంఘటనలను మీడియాకు వివరించారు.

● తాడు పట్టుకుని బతికి బయటపడ్డాను
● కారు రావడంతో పరుగెత్తి గొల్లప్రోలు చేరుకున్నాను
● పిల్లలు అనాథలవుతారని కాళ్లు పట్టుకున్నా కనికరించలేదు
● తాటిపర్తి జంటహత్యల సంఘటనలో తప్పించుకున్న కుంపట్ల సూరిబాబు



వివరాలు తెలుపుతున్న కుంపట్ల సూరిబాబు(బాబ్జి)

గొల్లప్రోలురూరల్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): కాకినాడజిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తికి చెందిన రంపం గంగాధర్ అదే గ్రామానికి చెందిన రంపం శ్రీను, తోరాటి సూరిబాబులను వారి వద్ద తీసుకున్న బాకీని తీరుస్తానని చెప్పి గ్రామశివారులోని పొలాల్లో ఉన్న బావి వద్దకు తీసుకువెళ్లి అందులో తోసివేసి హత్య చేయడమేగాక కుంపట్ల సూరిబాబు(బాబ్జి)పై హత్యాయత్నానికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈసంఘటనకు సంబంధించి సూరిబాబు తనకు ఎదురైన సంఘటనలు గురించి తెలిపారు. 16వ తేదీ రాత్రి 8గంటల సమయంలో గంగాధర్ పలుమార్లు తనకు ఫోన్ చేశాడని, ఆ సమయంలో తాను స్నానం చేస్తున్నట్లు సూరిబాబు చెప్పారు. తన భార్య ఫోన్ ఎత్తి స్నానం చేస్తున్నాడని చెప్పగా తాను తయారై వచ్చే వరకూ ఇంటి బయట గంగాధర్ వేచి ఉన్నాడని, తన దగ్గర తీసుకున్న అప్పునకు సంబంధించి వడ్డీ డబ్బులు ఇవ్వడానికి వచ్చాడని భావించానని తెలిపారు. గొల్లప్రోలు వెళ్లే దారిలో ఉన్న సుద్దగడ్డ కాలువలో సెల్‌ఫోన్ పడిపోయిందని, దానిని వెతికేందుకు వెళదామని చెప్పి తీసుకువెళ్లి మరలా వెనక్కి తీసుకువచ్చాడని చెప్పారు. టీ తాగుదామని చెబితే గొల్లప్రోలు, కత్తిపూడి వెళ్లదామంటే కాదని ధర్మవరం వెళ్లి టీ తాగి తిరిగి రాగా తాటిపర్తి ఊరులోకి రాగా వేగంగా పోనిచ్చి మరలా సుద్దగడ్డ కాలువ వద్దకు తీసుకువచ్చాడని తెలిపారు. ఎందుకు ఉదయం వెళ్లదామని తాను చెప్పగా ఫోన్‌లోని ఫోన్‌పేలో 1.10లక్షలు డబ్బులు ఉన్నాయని ఇప్పుడే వెళ్లాలని చెప్పాడన్నారు. కాలువ వద్దకు రాగానే తన మెడపై బలవంతంగా పట్టుకుని సుద్దగడ్డకాలువలోని నీటిలో ముంచేందుకు ప్రయత్నించాడని సూరిబాబు తెలిపారు. ఆ సమయంలో సుద్దగడ్డ కాలువ దాటేందుకు రైతులు ఏర్పాటు చేసుకున్న తాడు ఉండటంతో దానిని పట్టుకుని బతికి బయటపడ్డానని చెప్పారు. తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని, వారు అనాథలు అయిపోతారని గంగాధర్ కాళ్లు పట్టుకుని బతిమలాడానని, నీకు కావలిస్తే మరో 2లక్షలు అప్పు ఇప్పిస్తానని చెప్పానని తెలిపారు. అయినా కనికరించలేదని, సరిగ్గా అదే సమయంలో ఆ దారిలో వచ్చిన కారు లైటు మీద పడటంతో గంగాధర్ పట్టు సడలించాడని, వెంటనే పరుగెత్తి పారిపోయి గొల్లప్రోలులోని బంధువుల ఇంటికి వెళ్లి అదే రోజు రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. 17వ తేదీ ఉదయం పోలీసులు తిరిగి రమ్మని పిలిచిన తర్వాత ఇద్దరినీ నూతిలో తోసి చంపినట్లు తెలిసిందని చెప్పారు. రాత్రి సమయంలో గంగాధర్ సైకో మాదిరిగా వ్యవహరించాడని తెలిపారు.

# బెదిరింపులకు భయపడి యువకుడి ఆత్మహత్య

తొండంగి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ముగ్గురు యువకులు తనను పలుమార్లు చంపుతానని బెదిరించడంతో భయపడిన తొండంగి గ్రామానికి చెందిన గాబు శివాజీ అనే యువకుడు గడ్డి మందుతాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తొండంగి పోలీసులు తెలిపారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారందించిన వివరాల ప్రకారం తొండంగి గ్రామానికి చెందిన మల్లిపాము గంగాధర్ (పండు) అనే యువకునికి వేరే యువతితో అక్రమ సంబంధం ఉందని గ్రామంలో శివాజీ ప్రచారం చేస్తున్నాడన్న అపోహతో అతనిపై కక్ష పెంచుకున్నాడన్నారు.గంగాధర్, అతని స్నేహితులు ఉమ్మిడి దేవిశ్రీ ప్రసాద్, మల్లిపాము తేజలు శివాజీని కొట్టి చంపుతామని పలుమార్లు బెదిరించారన్నారు. వినాయక నిమజ్జనం సమయంలో కూడా గొడవపడ్డారన్నారు. వారం రోజుల కిందట శివాజీ ఒంటిమామిడి వైపు నుంచి వస్తుండగా శ్మశానం సమీపంలో ముగ్గురూ ఉండి బెదిరించారన్నారు. ఈ విషయాలు ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు చెప్పాడన్నారు. ఈ నేపథ్యంలో భయపడిన శివాజీ 18 వతేదీ అర్ధరాత్రి గడ్డి మందుతాగి వాంతులు చేసుకుంటుండగా గమనించిన తల్లిదండ్రులు స్థానిక ఆసుపత్రికి, అక్కడినుంచి తుని తదుపరి కాకినాడ ఆసుపత్రిలకు చికిత్స నిమిత్తం తరలించారన్నారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారంరాత్రి మృతి చెందినట్లు వారు తెలిపారు. తన కుమారుడి మృతికి గంగాధర్, దేవిశ్రీప్రసాద్, తేజలే కారణమంటూ తండ్రి గాబు విష్ణు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ జగన్మోహన్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

## తునిలో క్రేన్ ఢీకొని పాస్టర్ మృతి

● చర్చికి వెళుతుండగా ఘటన

తునిరూరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి):చర్చికి వెళుతుండగా క్రేన్ ఢీకొని పాస్టర్ మృతి చెందిన ఘటన తునిపట్టణ రైల్వే ఫ్లైఓవర్‌పై జరిగింది. శనివారం సువార్త చెప్పేందుకు చర్చికు వెళుతుండగా అనకాపల్లి జిల్లా పాయకరావుపేటకు చెందిన ఆవుల ప్రసాద్(28) క్రేన్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దైవచింతన గల ప్రసాద్ నిత్యం ఏదో ఒక చర్చిలో సువార్త చెబుతూ జీవనం సాగిస్తాడు. ఎక్కడికైనా నడిచే వెళుతుంటాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈక్రమంలో శనివార సాయంత్రం తుని పట్టణంలో ఒక చర్చికి వెళుతుండగా క్రేన్ ఢీకొనడంతో మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు.

## బాలబాలాజీకి ప్రత్యేక పూజలు

మామిడికుదురు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): అప్పనపల్లి బాలబాలాజీ స్వామివారికి శనివారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునే వేదమంత్రోచ్చారణల మధ్య సుప్రభాత సేవ నిర్వహించి ఘనంగా తొలిహారతి ఇచ్చారు. శనివారం స్వామివారిని 3500మంది దర్శించుకున్నారు. నిత్యాన్నదాన పథకంలో 1800మంది భోజనం చేశారని, రూ2,16,920 ఆదాయం వచ్చిందని సహాయ కమిషనర్ రాజు తెలిపారు.

యూరియా, ఎరువుల పంపిణీలో

# నిబంధనలు బేఖాతరు

● ఒమ్మంగి సొసైటీ పరిధిలో నలుగురికి షోకాజ్ నోటీసులు




మండల వ్యవసాయాధికారి అమృత

ప్రత్తిపాడు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): యూరియా ఎరువుల పంపిణీలో నిబంధనలు బేఖాతరు చేసిన కాకినాడజిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పరిధిలో నలుగురికి వ్యవసాయాధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. యూరియా ఎరువుకు గడిచిన రెండు నెలలుగా డిమాండ్ ఏర్పడి కొరత నెలకొన్న పరిస్థితుల్లో ఒమ్మంగి సొసైటీకి మంజూరైన యూరియా ఎరువును కొందరికి అధిక మొత్తంలో అందజేయడంతో వ్యవసాయాధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒమ్మంగి పీఏసీఎస్‌కు గత జూలైలో 62.700టన్నులు, ఆగస్టులో 30.250టన్నులు యూరియా మంజూరైంది. దాదాపు 93టన్నుల యూరియా ఈ సొసైటీ ద్వారా రైతులకు పంపిణీ చేశారు. యూరియా ఎరువు డిమాండ్ అధికంగా ఉన్న పరిస్థితుల్లో నలుగురిలో ఒకరికి 50బస్తాలు, ముగ్గురికి 40 బస్తాలు వంతున పంపిణీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 5ఎకరాలు ఉన్నప్పటికీ 20 బస్తాల వరకు పంపిణీ చేయవచ్చనే నిబంధన పాటించలేదు. దీంతో మండల వ్యవసాయాధికారి జోకా అమృత ఆధ్వర్యంలో వ్యవసాయాధికారుల బృందం ఈ సొసైటీలోని యూరియా పంపిణీపై విచారణ నిర్వహించారు. రైతులకు 50 బస్తాలు, 40 బస్తాలు వంతున నలుగురికి అందజేసిన వైనంపై వేలిముద్రలు వేసిన వారిని గుర్తించారు. సొసైటీ పరిధిలోని కొప్పన గంగారావు, రామకుర్తి వంశీ, నాగులాపల్లి బాలకుమార్, సుంకర గంగాధర రామారావులను గుర్తించి వీరికి వ్యవసాయాధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నలుగురు అపరాధ రుసుము చెల్లించే విధంగా వ్యవసాయాధికారులు ఉన్నతాధికారులకు నివేదికలు పంపారు. ఆగస్టులో వచ్చిన యూరియా ఎరువు పంపిణీ విషయంలో రైతులకు యూరియా ఎక్కువ అవసరం ఉన్న కారణంగా ఎరువుల లారీ వచ్చిన వెంటనే పెద్ద ఎత్తున రైతులు ఒకేసారి లారీ వద్దకు రావడంవల్ల స్టాక్ డీపీటీలో నమోదు చేయకుండా అందజేశామని సేల్స్‌మ్యాన్ గొల్ల శివకుమార్ లిఖితపూర్వకంగా తెలిపారు. ఈ విషయంలో తప్పిదం జరిగిందని శివకుమార్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీలకు గురుకులం విద్యార్థినుల ఎంపిక

ఏలేశ్వరం, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా జగ్గంపేటలో నిర్వహించిన అండర్-19 జూడో పోటీలలో గురుకుల పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు వైస్ ప్రిన్సిపాల్ రోజారమణి తెలిపారు. విద్యతోపాటు క్రీడల్లోనూ కీర్తన, సాయి లావణ్య, రమ్యలు సత్తాచాటుతున్నారన్నారు. విద్యార్థినులను ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.



ఏలేశ్వరంలో జూడో పోటీలకు ఎంపికైన గురుకులం విద్యార్థినులు

# తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్

● నలుగురు దొంగల అరెస్టు
● రూ.75వేల విలువైన చోరీ సొత్తు స్వాధీనం

అన్నవరం, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఎవరూ లేని సమయంలో ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులను శనివారం అరెస్టు చేసి ప్రత్తిపాడు కోర్టులో హాజరుపరిచినట్లు అన్నవరం ఎస్ఐ హరిబాబు తెలిపారు. కాకినాడ ప్రాంతానికి చెందిన పాలెపు సతీష్, బలసాడి దనుష్, బర్రికల లక్ష్మణరావు, వంతాడ సత్యసాయిలు దొంగతనాలకు పాల్పడుతూ అందినకాడికి దోచుకోవడంతో నిఘాపెట్టి కత్తిపూడి శివారులో అరెస్టు చేశామని వీరివద్ద నుంచి వెండిచెంబు, జత వెండిపట్టీలు, ఒక టీవీని స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ సుమారు రూ.75వేలు ఉంటుందని ఎస్ఐ తెలిపారు.



పట్టుబడిన నిందితులతో అన్నవరం ఎస్ఐ హరిబాబు



లఘు చిత్రాల ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాదు, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, సినీ ప్రముఖులు

# వేడుకగా లఘు చిత్రాల ప్రదర్శన

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు20 (ఆంధ్రజ్యోతి): భాషా, సాహిత్యం, కళలు, ఇతర ఆచారాలను గౌరవించడం ద్వారానే తెలుగు వికాసం, సంస్కృతి రక్షించబడుతుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గుంటూరు భారతీయ విద్యాభవన్‌లో బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఆడిటోరియంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు 2026 సన్నాహాల్లో భాగంగా శనివారం తెలుగు భాషా వికాసంపై ఎంపిక చేసిన 44 లఘు చిత్రాల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎన్టీఆర్ తన చిత్రాల ద్వారా భాష ఉన్నతికి కృషిచేశారని, ఆయన అడుగుజాడల్లో పయనించాలన్నారు. మాజీ ఎంపీ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాదు మాట్లాడుతూ జాతి అస్తిత్వానికి మాతృభాష కొలమానమని అన్నారు. గ్రాంధిక భాష నుంచి వ్యవహారిక భాష ప్రాధాన్యతను గుర్తించి దాని అభివృద్ధికి కృషిచేసిన గిడుగు రామ్మూర్తి తెలుగు భాషోద్యమ పితామహుడు అని కొనియాడారు. తూర్పు ఎమ్మెల్యే నజీర్ మాట్లాడుతూ ప్రత్యేక మంత్రిత్వశాఖ ద్వారా తెలుగు భాషా వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షురాలు పొడపాటి తేజస్విని మాట్లాడుతూ వేమన, సుమతి శతకాలు ద్వారా తెలుగు భాష మాధుర్యాన్ని రుచి చూస్తారన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఆంధ్ర సారస్వత పరిషత్తు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చే ఏడాది జనవరిలో జరుగనున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు చరిత్రలో చిరస్థాయిగా మిగిలేలా కృషి చేస్తున్నట్లు వివరించారు. అనంతరం ప్రదర్శించిన లఘు చిత్రాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా గిడుగు రామ్మూర్తి పంతులుపై కొత్తపల్లి సీతారాం నిర్మించి దర్శకత్వం వహించిన కృత్రిమ మేధస్సుతో రూపొందించిన 'తెలుగు వెలుగు గొడుగు గిడుగు" లఘు చిత్రం విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో వివిఐటి విసి వాసిరెడ్డి విద్యాసాగర్, బ్రాహ్మణ పరిషత్ ఛైర్మన్ బుచ్చిరాంప్రసాద్, సినీ ప్రముఖులు దశరథ్, కోన వెంకట్, డివై చౌదరి, బివిఎస్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి ఆక్రమణకు దౌర్జన్యం

● పట్టపగలే కిరాయి మూకల దురాక్రమణ!

కాకినాడక్రైం, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): నకిలీ డాక్యుమెంట్లతో ఓ ఇంటిని ఆక్రమించుకునేందుకు పట్టపగలే కిరాయి మూకలు కాకినాడ సూర్యనారాయణపురంలో దురాక్రమణకు పాల్పడిన సంఘటన తీవ్ర కలకలం రేపింది. మన్యం నాగేశ్వరరావు కుటుంబం స్థానిక 28వ వార్డులో వారి వీధిలో తన సోదరి గుండు సత్యవతి ఇంట్లో కొన్నేళ్లుగా నివాసం ఉంటున్నారు. ఇటీవల సోదరి మరణించింది. అంతకుముందు సోదరుడు నాగేశ్వరరావు పేరుపై తన ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చింది. ఈ క్రమంలో ఇంటికి మరమ్మతులు చేయించుకుని ఆ ఇంట్లో నివాసం ఉంటున్నాడు. శనివారం కొంతమంది దుండగులు అకస్మాత్తుగా నాగేశ్వరరావు ఇంట్లోకి చొరబడ్డారు. నకిలీ పత్రాలతో ఇంట్లోకి వచ్చి ఈ ఇల్లు ఖాళీ చేయాలని లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ హఠాత్ పరిణామానికి ఖంగుతిన్న నాగేశ్వరరావు తేరుకుని ఈ ఇల్లు తనదని, ఈ ఇంట్లోకి అక్రమంగా ఎలా ప్రవేశిస్తారని ప్రశ్నించాడు. ఈ ఇంటిపై తమకు సర్వహక్కులు ఉన్నాయని, నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలతో కోట్లాది రూపాయల విలువైన ఆస్తిని కొట్టేసేందుకు ప్రయత్నించడంతో తగాదా జరిగింది. దాంతో రెచ్చిపోయిన కిరాయి మూకలు నాగేశ్వరరావుపై దాడి చేసేందుకు ప్రయత్నించడం, భార్య కుటుంబ సభ్యులపై దాడికి ప్రయత్నించిన దుండగులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. తన ఇల్లు కబ్జాకు ప్రయత్నిస్తున్న కిరాయి మూకల నుంచి తనకు రక్షణ కల్పించి, దుండగులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరాడు.

# కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

## అక్కినేని జయంతి

కార్పొరేషన్ (కాకినాడ), సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): తెలుగు సినిమా తొలి నాట అగ్ర నాయకుల్లో అక్కినేని నాగేశ్వరరావు అరుదైన నటుడు అని న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన జయంతిని నగరంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అడబాల రత్నప్రసాదరావు, డాక్టర్ శిరీష, ప్రసాద్‌నాయుడు, పి.ధర్మచంద్రరాజు, బుద్ధరాజు సత్యనారాయణరాజు, గణేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ నరసింహనాయక్




సామర్లకోటలో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప



కాకినాడ పోలీస్ గెస్ట్‌హౌస్ ఆవరణలో మొక్క నాటుతున్న ఎస్పీ బిందుమాధవ్

# ఊరువాడా స్వచ్ఛ సంకల్పం

జీజీహెచ్ (కాకినాడ), సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, గ్రీన్ ఏపీ అటవీకరణ ద్వారా పచ్చదనాన్ని ప్రోత్సహించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ జె.నరసింహనాయక్ కోరారు. శనివారం కాకినాడ డీఎంహెచ్‌వో కార్యాలయంలో గ్రీన్ ఏపీ అటవీ కరణ ద్వారా పచ్చదనాన్ని ప్రోత్సహించండి థీమ్‌తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ ప్రదేశాలతో పాటు పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీల సమీపంలో ఉండే రోడ్లలో విరివిగా మొక్కలు నాటాలని కోరారు. మిద్దెలపై మొక్కలు పెంచాలని, రూఫ్ టాప్ గార్డెన్‌ల ద్వారా స్వచ్ఛమైన గాలి పీల్చడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో డీఎల్‌టీవో డాక్టర్ ఎస్.చలమయ్య, టీబీ నివారణ ఎంవో డాక్టర్ ఐ.ప్రభాకర్, ఇన్‌చార్జి డీఎంవో డాక్టర్ విల్సన్, రిజర్వు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కమలనాథ్ తదితరులు పాల్గొన్నారు.

**కాకినాడ క్రైం (ఆంధ్రజ్యోతి):** భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత సమాజం అందించేందుకు విరివిగా మొక్కలు నాటాలని ఎస్పీ బిందుమాధవ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన కాకినాడ పోలీసు గెస్ట్‌హౌస్ ఆవరణలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా భావించి మొక్కలు పెంచి పర్యావరణ సమతుల్యతను కాపాడాలన్నారు. ఏఎస్పీ మనీష్‌దేవరాజ్ పాటిల్, ఏఎస్పీ ఏఆర్ ఎస్.శ్రీనివాసరావు, పలువురుసీఐలు పాల్గొన్నారు.

**సర్పవరం జంక్షన్ (ఆంధ్రజ్యోతి):** ఆహ్లాదకరం, ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు కోసం ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని స్వచ్ఛందంగా తగ్గిద్దామని, కాటన్ కవర్లు వాడదామని జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ పిలుపునిచ్చారు. రమణయ్యపేట శివారు బాపన్నదొర కాలనీ సచివాలయం-3 ప్రాంగణంలో గ్రామ కార్యదర్శి పిడుగు పాం దురంగారావు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో మొక్కలు నాటిన అనంతరం స్థానికులు, సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ర్యాలీలో పాల్గొన్నారు. ఎంపీడీవో పసుపులేటి సతీష్, డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఆర్ ఆంజనేయులు, కూటమి నాయకులు తాటికాయల వీరబాబు, తురగా సంతోష్, రాయుడు అనిల్, సునీల్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**సామర్లకోట (ఆంధ్రజ్యోతి):** పట్టణంలోని గాంధీనగర్‌లో కమిషనరు ఎ.శ్రీవిద్య అధ్యక్షతన స్వచ్ఛ సంకల్ప కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై చెత్త వేయకుండా మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గాంధీనగర్‌లో రూ. 11లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కిచెన్ గార్డెనింగ్‌లో ప్రతిభ కనబర్చిన నలుగురు మహిళలకు ఎమ్మెల్యే చినరాజప్ప, కమిషనరు శ్రీవిద్య మొక్కలను బహుమతులుగా అందజేశారు. కూటమి నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు శ్రీనివాసు, దేవళ్ల జయలక్ష్మి, అందుగుల మణికుమారి, వల్లూరి దొరబాబు, వాడపర్తి వీరభద్రరావు, ఎండీ సైపుల్లా, బొందల రామలక్ష్మి, సూరిసత్తి, జార్జి చక్రవర్తి, యండమూరి వాసు, సరోజా వాసు, అత్తిలి కృష్ణ, మంచెం సాయిబాబు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని బ్రౌన్‌పేట నుంచి కోట్లమ్మ చెరువు వరకు రూ.60లక్షలతో తాగునీటి పైపులైను పనులకు ఎమ్మెల్యే చినరాజప్ప శ్రీకారం చుట్టారు.



కాకినాడ రూరల్ రమణయ్యపేట శివారు బాపన్నదొర కాలనీలో మొక్క నాటుతున్న జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్




జేఎన్టీయూలో మొక్కలు నాటుతున్న డైరెక్టర్ కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, విద్యార్థులు

**జేఎన్టీయూకే (ఆంధ్రజ్యోతి):** వర్సిటీ ఆవరణలోని యూసీఈకేలో ఇంజనీరింగ్ విభాగాల వద్ద ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు కలిసి మొక్కలు నాటారు. డైరెక్టర్ కృష్ణప్రసాద్, యూసీఈకే ప్రిన్సిపాల్ మోహన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్స్ దీక్షితులు, స్వరూపారాణి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త జి.శ్యామ్‌కుమార్, అధికారులు రమణాజీ, కిరణ్మయి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

**కరప (ఆంధ్రజ్యోతి):** అందరూ సమష్టి బాధ్యత తీసుకుని ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాలని ఇన్‌చార్జి ఎంపీడీవో సలాది వెంకటశ్రీనివాసరావు సూచించారు. కరపలో సచివాలయ సిబ్బంది, నాయకులు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు చేతపట్టుకుని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి యు.నిర్మలాదేవి, శివరామ్, జనసేన నేత బోగిరెడ్డి గంగాధర్, పేపకాయల పవన్‌కుమార్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, యానిమేటర్లు పాల్గొన్నారు.



హరితహారంగా ఏర్పడ్డ కాకినాడ పీఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**కాకినాడ రూరల్ (ఆంధ్రజ్యోతి):** విద్యార్థులు, యువత పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పీఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కందుల ఆంజనేయులు సూచించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. సుమారు 800 మంది విద్యార్థులు, అధ్యాపకులు ర్యాలీ నిర్వహించి హరితహారం నిర్మించారు. ఎన్ఎస్ఎస్ పీవోలు జాన్‌శామ్యూల్, పావని, కృష్ణారావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**పెద్దాపురం (ఆంధ్రజ్యోతి):** పట్టణంలోని గుర్రాల సెంటరు వద్ద ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మొక్కలు నాటారు. మున్సిపల్ కమిషనరు శ్రీకాంత్‌రెడ్డి, కూటమి నేతలు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఆర్డీవో శ్రీరమణి మొక్కలు నాటారు.



భవానీ మాల ధరిస్తున్న భక్తులు

## పాదగయలో వైభవంగా భవానీ మాలధారణ

పిఠాపురం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాదగయ క్షేత్రంలో శనివారం భవానీభక్తుల మాలధారణ వైభవంగా జరిగింది. పాదగయ పుష్కరిణిలో స్నానాలు ఆచరించిన అనంతరం కుక్కుటేశ్వరస్వామి సన్నిధిలో కొలువైయున్న రాజరాజేశ్వరీదేవి, దశమ శక్తి పీఠం అధిష్ఠానదేవతైన పురుహూతికా అమ్మవార్ల సన్నిధిలో భక్తులు భవానీ మాల ధరించారు. తెల్లవారుజామున ప్రారంభమైన భవానీ భక్తుల రాక ఉదయం 10 గంటల వరకు కొనసాగింది. ఈవో కాట్నం జగన్మోహనశ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



నాణేలతో తయారుచేసిన దండ

## శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

పెద్దాపురం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మరిడమ్మ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వాహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు దేవస్థానం సహాయ కమిషనరు కె.వి జయలక్ష్మి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఈ నెల 22 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించే నిమిత్తం రెండు, పది రూపాయల నాణేలతో దండలు తయారు చేయించినట్టు చెప్పారు.

## తొలి తిరుపతికి పోటెత్తిన భక్తులు



పెద్దాపురం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తొలి తిరుపతికి శనివారం భక్తులు పోటెత్తారు. శృంగార వల్లభస్వామికి అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సుమారు 10వేల మందికి పైగా భక్తులు వారిని దర్శించుకున్నారు. రూ.2,53,756 ఆదాయం లభించినట్టు ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు.

## గొల్లప్రోలు ఎంఈవోగా శ్రీనివాస్



గొల్లప్రోలు, సెప్టెంబరు 20 (ఆంధ్ర జ్యోతి): గొల్లప్రోలు మండల విద్యాశాఖాధికారి-1గా వెన్నా శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎంఈవోగా పనిచేసిన నాయుడు వెంకటేశ్వరరావు గత నెలాఖరున ఉద్యోగ విరమణ చేశారు. దీంతో జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజిక్స్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాసరావుకు గొల్లప్రోలు ఎంఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన్ను ఎంఈవో-2 శివప్రసాద్, ఎమ్మార్సీ సిబ్బంది, పలువురు ప్రధానోపాధ్యాయులు అభినందించారు.



వేళంగి హైస్కూల్లో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## వేళంగిలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

కరప, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): వేళంగిలోని మెర్లాస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ సవిలే నీలిమారాజేష్ దంపతులు ఏర్పాటుచేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ శనివారం ఘనంగా జరిగింది. ప్రముఖ వైద్యుడు డాక్టర్ కాకర రామ్‌స్వరూప్ జవహర్ దంపతులు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ముందుగా బౌద్ధ వివాహకర్త గిడ్ల వీరప్రసాద్ బుద్ధ వందనం చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఈవో కొప్పుల బులికృష్ణవేణి, నాయకులు మెర్ల వీరయ్యచౌదరి, డాక్టర్ బొండా వెంకన్నరావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ పాకా చంద్రరావు, పి.నరసింహమూర్తి, సాంబత్తుల వెంకట్రావు, మారెళ్ల రాఘవులు, హెచ్ఎం రాపర్తి త్రిమూర్తులు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి పినిశెట్టి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.



పద్మశ్రీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న క్రిస్టియన్ కౌన్సిల్ ప్రతినిధులు

## ఎమ్మెల్సీ పద్మశ్రీని కలిసిన క్రిస్టియన్ కౌన్సిల్ ప్రతినిధులు

కాకినాడ సిటీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీని క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు మోసా అబ్రహం ఆధ్వర్యంలో ప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వంతో కలిసి సుపరిపాలన అందించాలని ప్రార్థించారు. కౌన్సిల్ రాష్ట్ర కోశాధికారి ఎస్.ప్రభాకర్, రాష్ట్ర నాయకుడు ఫణి, జిల్లా నాయకులు ఆకాను ఏసుదాసు, కె.జార్జిబాబు, నక్క షాలెంరాజు, ఎం.సాల్మన్‌రాజు, పి.సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## 'పిల్లల ఆరోగ్యంపై తల్లులు అప్రమత్తంగా ఉండాలి'

కొత్తపల్లి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పిల్లల ఆహార అలవాట్లలో తల్లులు అప్రమత్తంగా వ్యవహరిస్తే ఊబకాయాన్ని నిరోధించవచ్చని ఐసీడీఎస్ పీడీ సీహెచ్ లక్ష్మి పేర్కొన్నారు. వాకతిప్ప 4వ అంగన్వాడీ కేంద్రంలో సీడీపీవో దుర్గాదేవి ఆధ్వర్యంలో శనివారం జరిగిన పోషన్ మా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తల్లులు పిల్లలకు జంక్‌ఫుడ్, నూనె, చక్కెర సాధ్యమైనంత వరకు తగ్గించాలన్నారు. ఫాదర్స్ కిచెన్, హెల్త్ న్యూట్రిషన్ రెసిపీ అంశంపై పిల్లల తండ్రులతో బాలామృతం తయారు చేయించారు. తొలుత అంగన్వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. వారికి పసుపు, కుంకుమ, గాజులు, వివిధ రకాల ఆకుకూరలను పీడీ లక్ష్మి అందజేశారు. సర్పంచ్ పాలాని దొరబాబు, జనసేన నాయకులు రావు అక్షయ్, దాకే రాజ్‌కుమార్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వాసంశెట్టి శ్రీనివాసరావు, కొత్తపల్లి ఎంపీడీవో ఎ.లక్ష్మీరెడ్డి, తహసీల్దారు జి.చిన్నారావు, అంగన్వాడీ సూపర్‌వైజర్ సారమ్మ, జి.వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

కాకినాడ సిటీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కాకినాడలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో క్లోవ్ డెంటల్ క్లినిక్, వాసన్ ఐ కేర్, డాక్టర్ మోహన్ డయాబెటిస్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. దీనిని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి (ఎఫ్ఏసీ) ఆర్‌సీహెచ్ వెంకటరావు ప్రారంభించారు. శిబిరంలో బీపీ, షుగర్, డెంటల్, కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉప గ్రంథాలయ ఇన్‌చార్జి అధికారి కె.కిషోర్, కార్యాలయ ఇన్‌చార్జి సీనియర్ అసిస్టెంట్ ఎం.శ్రావ్య, సిబ్బంది, ఆయా ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



అమ్మవారి వేషధారణలో చిన్నారి

## అలరించిన రాక్షస సంహారం

పిఠాపురం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): చిన్నారుల నవదుర్గల వేషధారణ, రాక్షస సంహారం ఆకట్టుకున్నాయి. శరన్నవరాత్రుల ప్రారంభానికి ముందుగానే పట్టణంలోని భాష్యం స్కూలులో శనివారం దసరా ఉత్సవాలు నిర్వహించారు. సీతారామలక్ష్మణులు, నవదుర్గ వేషధారణలో చిన్నారులు అలరించారు. రాక్షస సంహారాన్ని కళ్లకు కట్టినట్టు చూపించారు. నవదుర్గల ప్రదర్శన ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ప్రిన్సిపాల్ పోలుపర్తి వేణు, ప్రైమరీ హెచ్ఎం అరుణ పాల్గొన్నారు.

## బీఎల్‌వోలకు శిక్షణ

కరప, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక చంద్రన్న సమావేశ మందిరంలో శనివారం బీఎల్‌వోలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై శిక్షణ ఇచ్చారు. కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లిబాబు విచ్చేసి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితా కచ్చితమైన సమాచారంతో పారదర్శకంగా ఉండేలా రూపొందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. బీఎల్‌వోలు తమ పరిధిలో ఇంటింటా తిరిగి జాబితాలో 80ఏళ్లకు పైబడిన ఓటర్ల ప్రస్తుత స్థితి, ఇతర ప్రాంతాలకు చెందిన వారి వివరాలను నమోదు చేయాలన్నారు. తహసీల్దారు తుమ్మల దుర్గాప్రసాద్, ఇన్‌చార్జి ఎంపీడీవో సలాది వెంకటశ్రీనివాసరావు, ఏవో ఇమ్మిడిశెట్టి సత్య, డీటీ దుర్గాప్రసాద్, ఆర్ఐ సీహెచ్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## దస్తావేజు లేఖర్ల ఆందోళన

పిఠాపురం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన ఆధార్, ఓటీపీ తదితర విధానాలకు నిరసనగా దస్తావేజు లేఖర్లు రెండో రోజైన శనివారం పెన్ డౌన్ పాటించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. దీంతో శుక్ర, శనివారాల్లో జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి.

**సామర్లకోట (ఆంధ్రజ్యోతి):** దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్‌తో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సామర్లకోట దస్తావేజు లేఖర్లు, స్టాంపు వెండర్ల సంక్షేమ సంఘ అధ్యక్షుడు మాల్యాల సీతాపతిరావు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. లేఖర్లకు సామర్లకోట, పరిసర ప్రాంతాలకు చెందిన గ్రామ సర్వేయర్లు సంపూర్ణ మద్దతు తెలిపారు. పేకేటి రమేష్, సూతి వెంకట్, గోగు అప్పారావు, షేక్‌లాల్, పేకేటి రాజా, పేకేటి చిరంజీవి, గొంచాల బాబు తదితరులు పాల్గొన్నారు.

## 'ఉపాధ్యాయులదే కీలక పాత్ర'



ఎమ్మెల్సీ రాజశేఖరాన్ని సత్కరిస్తున్న అతిథులు

కార్పొరేషన్ (కాకినాడ), సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్ తరాలకు మంచి పౌరులను అందించడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం పేర్కొన్నారు. శ్యామ్ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ పొందిన అభ్యర్థులు డీఎస్సీలో స్టేట్, జిల్లా టాప్ ర్యాంకులతో పాటు మొదటి ప్రయత్నంలోనే 712 పోస్టులు సాధించారు. ఈ సందర్భంగా విద్యుత్‌నగర్‌లోని ఇనిస్టిట్యూట్‌లో శనివారం మెగా డీఎస్సీ విజయోత్సవ సభ నిర్వహించారు. ఉద్యోగాలు సాధించిన వారిని, వారి తల్లిదండ్రులను సత్కరించారు. శ్యామ్ ఇనిస్టిట్యూట్ ఫౌండర్ చైర్మన్ గుంటూరి శ్యామ్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కేవీవీ సత్యనారాయణ, బెండపూడి ప్రసాద్ మాస్టర్ పాల్గొన్నారు.

## సామర్లకోట, గొల్లప్రోలుల్లో భారీ వర్షం



సామర్లకోటలో ముంపులో జయలక్ష్మి థియేటర్ రోడ్డు

సామర్లకోట, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట పట్టణం, మండలంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, పిడుగులతో సుమారు 40 నిమిషాలు కుంభవృష్టి కురిసింది. ఆర్టీసీ కాంప్లెక్స్, జయలక్ష్మి థియేటర్ రోడ్డు, మఠం సెంటర్, వీర్రాఘవపురం, రథం షెడ్డు సెంటర్, కొత్తూరు, మున్సిపల్ కార్యాలయం సెంటర్లలో రెండడుగుల ఎత్తున వర్షం నీరు చేరడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బస్ కాంప్లెక్స్‌లో పెద్ద ఎత్తున మురుగునీరు చేరడంతో ప్రయాణికులు చిన్నారులు, లగేజీలతో తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు.

**గొల్లప్రోలు (ఆంధ్రజ్యోతి):** గొల్లప్రోలులో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఎక్కడికక్కడ డ్రైన్లు పొంగిపొర్లి రోడ్లపైకి నీరు చేరింది. రహదారులపై నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

### సర్పవరం ఎస్ఐ శ్రీనివాసరావు

జేఎన్టీయూకే, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టరీత్యా కఠిన శిక్షలు ఉంటాయని సర్పవరం ఎస్ఐ శ్రీనివాసరావు పేర్కొన్నారు. వర్సిటీలోని అలూమ్ని ఆడిటోరియంలో జేఎన్టీయూకే, యూసీఈకే ఎన్ఎస్ఎస్ విభాగాలు, జిల్లా పోలీసు విభాగం సంయుక్త ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్, మద్యం, మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ బెదిరింపుల వల్ల పెరుగుతున్న సవాళ్లపై ఎస్ఐ అవగాహన కల్పించారు.

స్మార్ట్ ఫోన్‌ను వినియోగించేటప్పుడు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అపరిచిత ఫోన్‌కాల్స్‌కు, అనుమానాస్పద లింక్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. ఎస్ఐ ఆచార్యులు, ప్రిన్సిపాల్ మోహన్‌రావు, కానిస్టేబుళ్లు, ఎన్ఎస్ఎస్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పాడ-మూలపేట బీచ్‌లో కోస్టల్ క్లీన్ అప్



కొత్తపల్లి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కోస్టల్ క్లీన్ అప్ వీక్‌లో భాగంగా ఉప్పాడ-మూలపేట బీచ్‌లో సముద్ర జలాల ఆవశ్యకత, బీచ్ పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. జిల్లా స్కౌట్స్-గైడ్స్ కార్యదర్శి ఎంవీవీ సత్యనారాయణ, అసిస్టెంట్ కమిషనరు ఎస్ఎస్ బేగం ఆధ్వర్యంలో 80 మంది స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులు సముద్ర జలాల పరిశుభ్రత, ఆవశ్యకత, బీచ్ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మూలపేట, ఉప్పాడ బీచ్‌లో వ్యర్థాలను సేకరించి శుభ్రపరిచారు. మూలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, స్కౌట్ ఉపాధ్యాయుడు ప్రసన్నకుమార్, గైడ్ కెప్టెన్ సునీత ర్యాలీలో పాల్గొన్నారు.

## దుర్గాడ శివాలయంలో మాస శివరాత్రి పూజలు

గొల్లప్రోలు రూరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): దుర్గాడ శివాలయంలో శనివారం మాసశివరాత్రి పూజలు జరిగాయి. పంచాయతన సమేత ఉమారామలింగేశ్వరస్వామికి అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు మహన్యాసపూర్వక ఏకాదశ మహా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు.

### నూతన చట్టాలపై అవగాహన

శంఖవరం, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సంఘం తీసుకొచ్చిన నూతన సవరణలు, చట్టాలపై బూత్ లెవెల్ అధికారులందరూ అవగాహన కలిగి ఉండాలని తహసీలారు తాతారావు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బూత్‌లెవెల్ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్, ఎస్ఎస్ఆర్ 2025పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • రాజవొమ్మంగి • అడ్డతీగల • వై రామవరం • గంగవరం • దేవీపట్నం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

## ఆరో రోజుకు విద్యుత్ ఉద్యోగుల నిరసన


ఆందోళనలో లోయర్ సీలేరు జేఏసీ సభ్యులు

మోతుగూడెం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): దశలవారీ ఆందోళనలో భాగంగా విద్యుత్ ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమం 6వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జాక్ నాయకులు కిరణ్, ఆనంద బాబు, రామారావు మాట్లాడుతూ విద్యుత్ యాజమాన్యం సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా... ఇప్పటి వరకూ అమలు చేయడం లేదని. అందువల్ల విద్యుత్ ఉద్యోగులు ఆందోళన చేస్తున్నామన్నారు. పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అపరిమిత మెడికల్ పాలసీ అమలు చేయడం లేదని వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## 'ఇల్లాలి ఆరోగ్యం.. ఇంటికి సౌభాగ్యం'

ఎటపాక,సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఇల్లాలి ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యమని, మహిళల ఆరోగ్య భద్రత దేశభవిష్యత్‌ను నిర్ధేశిస్తుందని డాక్టర్ దుర్గాప్రసాద్, బీజేపీ మండలాధ్యక్షుడు నలజాల శ్యామ్‌ప్రసాద్ అన్నారు. శనివారం నెల్లిపాక పీహెచ్‌సీలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, గర్భిణులు, బాలింతలకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు పుట్టి రమేష్, డాక్టర్‌శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## 'బీసీ కాలనీ సమస్యలు పరిష్కరించండి'


పీవోకు పోలవరం సమస్యలు తెలియజేస్తున్న కాలనీ ప్రజలు

వీఆర్‌పురం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): వీఆర్‌పురంలోని బీసీ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలంటూ చింతూరు ఐటీడీఏ పీవో శుభమ్ నొఖ్వాకు విన్నవించారు. శనివారం ఆ కాలనీ సమస్యలు తెలుసుకు నేందుకు వచ్చిన పీవోకు కాలనీ ప్రజలు తమ గోడును వెళ్లబోసుకున్నారు. అంతర్గత రోడ్లు లేవని, వాటర్ సమస్య, కాలనీ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు పూర్తిస్థాయిలో బీటీ రోడ్డు వేయకుండా మధ్యలో ఆపేసి రెండు సంవత్సరాలవుతున్నా... అధికారులెవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పీవో స్పందిస్తూ పై స్థాయి వారితో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు వాళ్ల రంగారెడ్డి, టీడీపీ నేతలు ఆచంటి శ్రీను, ముత్యాల సిద్ధార్థ, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, బొర్ర ఆది, ముత్యాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఆదివాసీ నిరుద్యోగుల అక్రమ అరెస్టుపై ఖండన

దేవీపట్నం, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఆదివాసీలకు స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని కోరుతూ గిరిజన మంత్రి క్యాంప్ ఆఫీస్ ముట్టడికి వెళ్లిన ఆదివాసీ నిరుద్యోగ యువతను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఖండించారు. శనివారం ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఇంటి ముట్టడికి మన్యంలోని ఐదు ఐటీడీఏల నుంచి ఆదివాసీ నిరుద్యోగులు వెళ్లి 2025 మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడంతో ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీపై స్పష్టత ఇవ్వాలన్నారు.

## డొంకరాయిలో మెడికల్ క్యాంపు

మోతుగూడెం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): డొంకరాయిలో శనివారం స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్‌ను స్థానిక మంగంపాడు ఆసుపత్రి వైద్యఅధికారి డాక్టర్ జోతిర్మయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యబృందం గ్రామ సచివాలయం ఆవరణలో భారీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. దీన్ని ఎంపీటీసీ సభ్యుడు కరకా వెంకటరమణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆసుపత్రి పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన గర్భిణులు, బాలింతలు, ఇతర రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి, వారికి న్యూట్రిషన్‌పై అవగాహన కల్పించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ ఎం.ఎక్షిత్, ఉప సర్పంచ్ ఎన్ . జయదాసు, పంచాయతీ కార్యదర్శి ఎన్. రఘుబాబు, హెల్త్ విజిట్ ఎం. బేబీ కల్యాణి, వార్డు సభ్యులు నీలాపు సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ గంగిరెడ్ల గురుమూర్తి ప్రసంగించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, సచివాలయంసిబ్బంది, ఆశా వర్కర్స్ వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛాంధ్ర .. స్వచ్ఛదివస్

మోతుగూడెం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): డొంకరాయి ఎస్టీ కాలనీ రోడ్డులో శనివారం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎన్. రఘుబాబు ఆధ్వర్యంలో రోడ్డుకి ఇరువైపులా పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కరకా వెంకటరమణ, వార్డు మెంబర్ నీలాపు సత్యనారాయణ, నేతలు కొర్ర తాళి, మడకం మనో, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**వై.రామవరం:** యర్రంరెడ్డిపాలెంలో శనివారం స్వచ్ఛాంధ్ర స్వచ్ఛదివస్‌లో భాగంగా గ్రీన్ ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్యం, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్నారావు, పంచాయతీ కార్యదర్శి పీ.రాహుల్, సత్యానంద రెడ్డి, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 104 సేవలపై సీఈవో ఆకస్మిక తనిఖీలు

వై.రామవరం, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): చవిటిదిబ్బలు పీహెచ్‌సీ పరిధిలో నిర్వహిస్తున్న 104 సేవలు నిర్వహణపై సీఈవో డీవీడీ ప్రసాద్ శనివారం ఆకస్మిక తనిఖీలు జరిపారు. పీ.యర్రగొండలో హెల్త్ చెకప్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. 104 సేవలు మరింత పటిష్ఠంగా అమలయ్యే దిశగా ప్రతి జిల్లాలో ఒక వాహనంలో డీఈవోగా విధులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లు అపర్ణ, శ్రావణి, ఎంఎల్‌హెచ్‌పీ వీరకుమారి, డీఈవో హరికల్యాణ్, పైలట్ పండుబాబు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు అవగాహన

అడ్డతీగల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉపాధ్యాయులకు వారి నైపుణ్య అభివృద్ధిపై క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు ఎంఈవో వీ.శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులకు సులభ పద్ధతిలో విద్యను బోధించడానికి దీక్షయాప్ ద్వారా వివిధ కోర్సులను పూర్తి చేయడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. 276 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చింతూరులో న్యాయసేవలు ప్రారంభం

చింతూరు,సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): చింతూరులో శనివారం సబ్ కలెక్టర్ పరిధిలో న్యాయసేవలు ప్రారంభించారు. ఈమేరకు ఇకపై విలీన మండలాల భూ వివాదాలు చింతూరు సబ్‌కలెక్టర్ కోర్టులోనే పరిష్కారం కానున్నాయి. ఏజెంట్ గవర్నమెంట్ హోదాలో చింతూరు సబ్‌కలెక్టర్ ఆయా భూ వివాదాలకు పరిష్కారం చూపే వెసులుబాటు అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా ప్రస్తుత సబ్‌కలెక్టర్ శుభంనోక్వాల్ ప్రతి శనివారం చింతూరు సబ్‌కలెక్టర్ కోర్టులో న్యాయ సేవలు అందనున్నట్టు పేర్కొన్నారు. దీంతో న్యాయవాదులు, కక్షిదారులు హర్షం వ్యక్తం చేశారు.

## రహదారి గోతులు పూడ్చారు

అడ్డతీగల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అడ్డతీగల - ఏలే శ్వరం ప్రధాన రహదారి అధ్వా నంగా ఉండటం... అది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో డిప్యూటీ సీఎం స్పందించారు. వెంటనే యుద్ధప్రాతిపదికన గోతులు పూడ్చివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో రంపచోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కుర్ల రాజశేఖర్ రెడ్డి పరిశీలించి తాత్కాలికంగా గోతులు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. జనసేన పార్టీ నాయకులు జయరామ్, సాయి, బాబీ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. రహదారి నిర్మాణానికి చొరవచూపిన పవన్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

## పారిశుధ్య కార్మికులను గౌరవంగా చూసుకోవాలి

• జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ


పారిశుధ్య కార్మికులను సన్మానించినఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గండేపల్లి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులను సగౌరవంగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజా నాయకులదేనని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శనివారం మండలంలోని జెడ్.రాగంపేట శివారు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పారిశుధ్య కార్మికుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి రుగ్మతలు గుర్తించి దానికి తగు వైద్యాన్ని అందించాలనే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించి శానిటేషన్ కిట్లు పంపిణీ చేశారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా స్టీల్ వాటర్ బాటిళ్లను అందజేశారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అడపా భరత్, కొత్త కొండ బాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, ఆసుపత్రి సూపరిండెంట్ ప్రణీత్, అడబాల వెంకటేశ్వరరావు, బుర్రి సత్తిబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పాండ్రంకి రాంబాబు, బస్వా చినబాబు, రేకా బుల్లి రాజు, మండపాక అప్పన్నదొర తదితరులు పాల్గొన్నారు. గండేపల్లిలో నిర్వహించిన పారిశుధ్య కార్మికుల సత్కార కార్యక్రమానికి ఎమ్మెల్యే నెహ్రూ హాజరయ్యారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నరేష్, టీడీపీ మండల అధ్యక్షుడు పోతుల మోహనరావు, యువనాయకులు జాస్తి వసంత్, అడబాల భాస్కరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు కంటిపూడి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు బొండా శ్రీను, గ్రామాధ్యక్షుడు బొల్లంరెడ్డి రామకృష్ణ, వెలమాటి కాశీ, సుంకవిల్లి రమేష్, శీలామంతుల వీరబాబు, చందు, ఎంపీడీవో సత్యరెడ్డి, ఏవో చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

### పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**జగ్గంపేట(ఆంధ్రజ్యోతి):** పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని వారు లేనిదే ప్రజారోగ్యం లేదని, కోవిడ్ సమయంలో ప్రాణాలను కూడా లెక్కచేయక విధులు నిర్వర్తించిన తీరు మరువలేనిదని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. స్వచ్ఛ తా హి సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం రాజమండ్రి రోడ్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణలో జగ్గంపేట మండలంలో 102 మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఘన సన్మానం, మెడికల్ కిట్లు పంపిణీ కార్యక్రమానికి ఆయన ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే నెహ్రూ శానిటేషన్ కిట్లుతోపాటు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా స్టీల్ వాట ర్ బాటిల్స్ అందజేశారు. అనంతరం పారిశుధ్య కార్మికుల ందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఎంపీడీవో చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడారు. ఎస్వీఎస్ అప్పలరాజు, అడపా భరత్, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ ప్రణీత్ , అడబాల వెంకటేశ్వరరావు, పైడిపాల సూరిబాబు, బుర్రి సత్తిబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పాండ్రంగి రాంబాబు, లక్కిరెడ్డి సూర్యావతి, తదితరులు పాల్గొన్నారు.

### గ్రీన్ తుని లక్ష్యంగా

తునిరూరల్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి):గ్రీన్‌ఏపీలో భాగంగా తుని పట్టణంలో 26వ వార్డులో బాలభవన్ వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ నార్ల భువన సుందరి, కమిషనర్ వెంకట్రావు మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రీన్ ఏపీ స్ఫూర్తితో గ్రీన్ తునికార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. వైస్‌చైర్మన్ కుచ్చర్లపాటి రూపాదేవి, టీడీపీ పట్టణ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి, కౌన్సిలర్లు కర్రి శ్రీదేవి, బి.అప్పారావు పాల్గొన్నారు.

### సత్యదేవుడికి వేడుకగా తిరుచ్చిసేవ

అన్నవరం, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): సత్యదేవుడికి శనివారం ప్రాకారసేవ వేడుకగా జరిగింది. ఉదయం 9గంటలకు ప్రధానాలయం నుంచి స్వామి, అమ్మవార్లను బాజాభజంత్రీలతో తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి తూర్పురాజగోపురం వద్దకు తోడ్కొనివచ్చారు. ప్రత్యేక పూజలు అనంతరం తూర్పురాజగోపురం చుట్టూ ముమ్మారు ప్రదక్షణ గావించారు. అనంతరం హారతులిచ్చి ప్రధానాలయానికి తీసుకెళ్లారు.

### బెండపూడిలో సామూహిక అన్నప్రాసన

తొండంగి, సెప్టెంబరు20 (ఆంధ్రజ్యోతి): ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం బెండపూడిలో సామూహిక అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. సీడీపీవోశ్రీలత, సూపర్‌వైజర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో సెక్టార్‌లో చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. బీజేపీ కన్వీనర్ వెలుగుల గోపాలకృష్ణ, జనసేన మండలాధ్యక్షుడు బెండపూడి నాయుడు, టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షులు బూసాల శ్రీనులు, సోమిశెట్టి నానాజీ చిన్నారులకు అన్నప్రాసన జరిపారు.

### దస్తావేజు లేఖర్ల నిరసన

తునిరూరల్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): తుని దస్తావేజు లేఖర్లు చేపడుతున్న పెన్‌డౌన్ ఆందోళన శనివారం రెండో రోజుకు చేరుకుంది. తుని రిజిస్టర్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్లు బైఠాయించి నిరసన తెలిపారు 2.0రిజిస్ట్రేషన్ విధానం వల్ల ప్రజలు, లేఖర్లు అసౌకర్యానికి గురవుతున్నారని, ఓటీపీని బహిర్గతం చేయడానికి ప్రజలు సంకోచిస్తున్నారన్నారు.

## టీడీపీ మండల అధ్యక్షుడిగా తమరాల



రౌతులపూడి, సెప్టెంబర్ 20 (ఆంధ్రజ్యోతి): మండల టీడీపీ అధ్య క్షుడి మూలగపూడి సర్పంచ్ తమరాల సత్యనారాయణను నియమించారు. టీడీపీ నేతలు ప్రత్తిపాడు పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్ర భ సమక్షంలో ఏకగ్రీవంగా రెండోసారి ఎన్నుకున్నారు. తన పై నమ్మకంతో రెండో సారీ అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యేకు రుణపడి ఉంటానన్నారు. సత్యనారాయణ ఎంపికపై కత్తిపూడి సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, ఎంపీపీ గంటి మళ్ల రాజ్యలక్ష్మి, రాష్ట్ర వెలమ కార్పొరే షన్ డైరెక్టర్ పైల సాంబశివరావు, మాజీ ఎంపీపీ ఇటంశెట్టి సూర్యభాస్క రరావు, కోసూరి కృష్ణవర్మ, మండల టీడీపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు

## మొక్కలతోనే మానవ మనుగడ


ఏలేశ్వరంలో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ సునీత, విద్యార్థులు

ఏలేశ్వరం, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇన్‌చార్జ్ ప్రగడ ప్రయాగమూర్తి నేతృత్వంలో శనివారం పట్టణ వీధుల్లో 200 మొక్కలు నాటారు. స్వచ్ఛాంధ్రా స్వర్ణాంధ్రలో భాగంగా ప్రిన్సిపాల్ సునీత, విద్యార్థులు, అధ్యాపకులు బొటానికల్ గార్డెన్‌లో మొక్కలు నాటారు. భూమిపై ఉన్న ప్రతీ జీవి ప్రత్యక్షంగా పరోక్షంగా మొక్కలపై ఆధారపడి జీవిస్తాయన్నారు. ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. వెంకటేశ్వరరావు, మధీనా, శివ, శ్రీలక్ష్మి, బంగార్రాజు, సతీష్, పుష్పా, దివ్య, రామలక్ష్మి, కళావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

### స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర

గండేపల్లి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.సత్యరెడ్డి, అధికారులు మొక్కలు నాటారు. ముందుగా కార్యాలయంలో పరిసరాలను శుభ్రపరిచారు. అనంతరం మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. ఏవో కె.చంద్రశేఖర్, ఏపీవో కృష్ణంరాజు, ఎంఈవో నాయక్, ఈసీ రమేష్, సిబ్బంది లలిత, టీఏలు శ్రీను, మోహన్, దొర, సిబ్బంది పాల్గొన్నారు.

### జలమయమైన రహదారులు

తునిరూరల్, సెప్టెంబరు20(ఆంధ్రజ్యోతి): శనివారం ఉదయం తీవ్ర ఎండకాయగా సాయంత్రం మబ్బులుకమ్ముకుని వర్షం కురిసింది. వర్షానికి పలు చోట్ల ప్రత్తి పంట నీట మునిగింది.పట్టణంలో డ్రైన్లు పొంగి పొర్లాయి.

### ఆదిత్యలో స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్-2025

గండేపల్లి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): సూరంపాలెం ఆదిత్య యూనివర్శిటీ ప్రాంగణంలో భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్ 2025ను ఘనంగా నిర్వహించినట్లు డిప్యూటీ ప్రోచాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమం విద్యార్థులకు తమ ఆవిష్కరణలను ప్రదర్శించే అద్భుతమైన వేదికగా నిలిచింది. ఈ హ్యాకథాన్‌లో 200 బృందాల విద్యార్థులు పాల్గొని సృజనాత్మక, వినూత్న ఆలోచనలు ప్యానెల్ ముందు ప్రదర్శించారు. ఈహ్యాకథాన్ ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మక సామర్థ్యాన్ని ప్రదర్శించడంలో విజయం సాధించారు.

### టీడీపీ మండల అధ్యక్షుడిగా దేవుళ్లు


దేవుళ్లును అభినందిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

శంఖవరం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండల పార్టీ అధ్యక్షుడిగా కొత్తపల్లికి చెందిన సీనియర్ బీసీ నేత ఈగల దేవుళ్ళను నియమించారు. ఎంపికైన దేవుళ్లను శనివారం ఎమ్మెల్యే సత్యప్రభ అభినందించారు. పార్టీకి విధేయుడిగా ఉంటూ బీసీలను ఐక్యం చేసి పార్టీ గెలుపులో కీలకపాత్ర పోషించిన దేవుళ్లకు సముచిత స్థానం లభించిందన్నారు. సీనియర్ నేత పర్వత, బద్ది రామారావు, వెన్నా శివ, కీర్తి సుబాష్, పోలంచిన్నా, కర్రి శివాజీ, బచ్చల గంగ, రాజాల చిట్టిబాబు తదితరులు దేవుళ్ల ఎంపికపై హర్షం వ్యక్తం చేశారు.

### పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

అన్నవరం, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని ఈవో సుబ్బారావు పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రత్నగిరిపై సిబ్బందితో ఆయన ప్రతిజ్ఞ చేయించారు.

### విజయవాడకు పాదయాత్రగా భవానీలు

శంఖవరం, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): దీక్షపూర్తి చేసుకున్న భవానీ భక్తులు పాదయాత్రగా విజయవాడ వెళ్లారు. కత్తిపూడికి చెందిన కంచిబోయిన శ్రీనివాస్ గురుభవానీ ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర మొదలుపెట్టారు. ఐదు రోజులు పాదయాత్ర తర్వాత విజయవాడ చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ముడుపులు చెల్లించుకుంటారని గురుభవానితెలిపారు.


కత్తిపూడి నుంచి విజయవాడ పాదయాత్రగా వెళ్తున్న భవానీలు

## దస్తావేజు లేఖర్ల ఆందోళన

ప్రత్తిపాడు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): పీడీఈ విధానంలో లోపాలను సరిచేసి అక్రమాలకు ఆస్కారం లేని విధంగా పాత పద్ధతిలో రిజిస్ట్రేషన్ కొనసాగించాలని డిమాండ్ చేస్తూ దస్తావేజు లేఖర్లు ధర్నా నిర్వహించారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద మండల దస్తావేజు లేఖర్లు పెన్‌డౌన్ కార్యక్రమం రెండోవ రోజు శనివారం కొనసాగింది. ఈ ఆందోళనకు నాయకత్వం వహించిన దస్తావేజు లేఖర్ల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పి. నాగేశ్వరరావు, అత్తి ఉమామహేశ్వరరావు మాట్లాడారు. ఈ ఆందోళనలో దస్తావేజు లేఖర్ల సంఘ నాయకులు ఇర్లంక రాంబాబు, చిలకమర్తి వెంకటరమణ, మదినే వెంకన్నదొర తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కోసం మొక్కులు చెల్లించిన భక్తులు

ప్రత్తిపాడు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కోసం శనివారం ప్రత్తిపాడుకు చెందిన భవానీ భక్తులు పాదయాత్ర చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే సత్యప్రభ ఎన్నికల్లో విజయం సాధిస్తే పాదయాత్రగా పెద్దాపురం మండలం దివిలి సమీపంలోని చిన్న తిరుపతి గ్రామంలో ఉన్న శృంగార వల్లభస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లిస్తామని స్థానికులు అంబటి బుజ్జి, వెలుగుల నాని, మరో 10 మంది మొక్కుకున్నారు. ఈ క్రమంలో వారంతా భవానీ మాలధారణతో శనివారం ఉదయం ప్రత్తిపాడు నుంచి బయలుదేరి పాదయాత్రగా చినతిరుపతి చేరుకుని శృంగార వల్లభస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో మదినే శ్రీను, ముప్పన బోయిన ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.


స్వచ్ఛాంధ్ర ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి

### అన్నవరంలో స్వచ్ఛాంధ్ర..స్వచ్ఛ దివస్ ర్యాలీ

అన్నవరం, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర...స్వచ్ఛ దివస్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ కుమార్‌రాజా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి వాడ్రేవు చక్రవర్తి ఆధ్వర్యంలో గ్రామంలో పలు కూడళ్లలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొమ్మిడి సత్తిబాబు, మడ్డు వీరబాబు, కడుపుకుట్ల కృష్ణ, పలివెల సతీష్ పాల్గొన్నారు.

### జగ్గంపేటలో...

జగ్గంపేట, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): జగ్గంపేట పోలీస్‌స్టేషన్ వద్ద శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్వహించారు. జగ్గంపేట పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ వైఆర్‌కె శ్రీనివాస్, ఎస్ఐ రఘునంద్, సిబ్బంది మొక్కలు నాటారు.

### సీసీ కెమెరాల ఏర్పాటుకు నిధులు మంజూరు

ప్రత్తిపాడు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ పరిధిలోని సీసీ కెమెరాల ఏర్పాటుకు మణప్పర్ ఫైనాన్స్ రూ.4.40 లక్షలు మంజూరు చేసింది. ఈ నగదు మొత్తాన్ని మణప్పర్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీ మణప్పర్ ఫైనాన్స్ కంపెనీ ద్వారా జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌కు శనివారం అందజేశారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రత్తిపాడు, ఏలేశ్వరం, అన్నవరం, రౌతులపూడి, పోలీస్‌స్టేషన్లకు 46 సీసీ కెమెరాల ఏర్పాటు చేయనున్నారు. కార్యక్రమంలో ఎస్‌బీ డీఎస్పీ కేవీవీ సత్యనారాయణ, అడిషనల్ ఎస్పీ జి.శ్రీనివాస్, పెద్దాపురం డీఎస్పీ బి.శ్రీహరిరాజు, ప్రత్తిపాడు సీఐ బి.సూర్య అప్పారావు, మణప్పర్ ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేకే ఫేక్ ధర్నాలు

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేటరూరల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): జగ్గంపేటలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వైసీపీ తీరుపై ధ్వజమెత్తారు. ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు అనునిత్యం ప్రజా సంక్షేమం కోసమే పాటుపడుతోందన్నారు. వైసీపీ నాయకులు మెడికల్ కాలేజీలపై ఫేక్ ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో 17 కాలేజీలు శాంక్షన్ చేయించారని ఒక్క కాలేజీ కూడా పూర్తి చేయలేక పోయారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 17 కాలేజీలను ప్రభుత్వ, ప్రైవేటు, భాగస్వామ్యంతో 25 సంవత్సరాల కాలం నిబంధనతో అభివృద్ధికి ఒప్పందం చేసుకున్నారని వివరించారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆర్థికంగా వెసులుబాటు ఉంటుందని 25 ఏళ్ల తర్వాత ఈ కాలేజీలు మళ్లీ ప్రభుత్వ పరం అవుతాయన్నారు. తోట నరసింహంకు ... జగన్ ఏది మాట్లాడితే అదే మాట్లాడటం తప్ప దానిపై అవగాహన లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, అడప తాతాజీ, తదితరులు పాల్గొన్నారు.

### స్వస్థ నారీ..సశక్త్ పరివార్ అభియాన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

రౌతులపూడి, సెప్టెంబర్ 20(ఆంధ్రజ్యోతి): స్వస్థ నారీ.సశక్త్ పరివార్ అభియాన్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి డీడీవో ఉమామహేశ్వరెడ్డి అన్నారు. శనివారం రౌతులపూడి సీహెచ్‌సీ ఆసుపత్రిలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ నిర్వహించారు. రౌతులపూడికి చెందిన గొంప గోవిందు ఆసుపత్రి దాత సినీనటుడు ఆర్.నారాయణమూర్తి కుటుంబ ప్రేమ్‌ను అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రెడ్డి గోవిందు, బండారు సత్తిబాబు, ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, మాజీ సర్పంచ్ పైల సాంబశివరావు, కైశర్ల సత్తిబాబు, జేట్లా రాజా, పసగడుగుల రమణ పాల్గొన్నారు.

**ప్రత్తిపాడు, (ఆంధ్రజ్యోతి):** స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ పథకంలో భాగంగా శనివారం ధర్మవరం సచివాలయం2, పెదశంకర్లపూడి గ్రామ పంచాయతీల వద్ద సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు గీతా సుధ, భూమిక, డాక్టర్ యశశ్వి మాట్లాడారు. ధర్మవరంలో సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి, కార్యదర్శి చెల్లుబోయిన వేణుగోపాల్, పెదశంకర్లపూడిలో సొసైటీ అధ్యక్షులు వరుపుల రామకృష్ణ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ చక్రవేణి, కూటమి నాయకులు కె.వీరస్వామి, జువ్విన తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబరు నుంచి పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంచాలి

ఎమ్మెల్యే నెహ్రూ

కిర్లంపూడి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులకు డిసెంబరు నుంచి రూ.వెయ్యి పెంచాలని ఎంపీడీవో హరికృష్ణను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశించారు. కిర్లంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శనివారం పారిశుధ్య కార్మికులకు సన్మానం నిర్వహించారు. జగపతినగరం సర్పంచ్ గుడాల శ్రీలత, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జరగబోయే పంచాయతీ ఎన్నికల అనంతరం పారిశుధ్య కార్మికులకు రూ.4వేలు వేతనాలు పెంచామన్నారు. అనంతరం కార్మికులను సత్కరించి మెడికల్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు వీరంరెడ్డి కాశీబాబు, చదరం చంటిబాబు తదితరులతో పాటు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

### ప్రత్తిపాడులో కుండపోత వర్షం

ప్రత్తిపాడు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా శనివారం మండలంలో కుండపోత వర్షం కురిసింది. శనివారం మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం వరకు విరామం లేకుండా ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ప్రత్తిపాడు ధర్మవరం 16వ నెంబరు జాతీయ రహదారిపై భారీ వర్షం కురవడంతో వాహన రాకపోకలకు అంతరాయం కలిగింది. పల్లపు ప్రాంతాలు జలమయంగా మారాయి.

### పర్యావరణానికి మొక్కలు దోహదం

రౌతులపూడి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రి వద్ద మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర నిర్వహించారు. రౌతులపూడి ఆసుపత్రిలో ఆసుపత్రి డీడీవో డాక్టర్ ఉమామహేశ్వరరెడ్డి, రెడ్డి బుల్లెబ్బాయి, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి చైర్మన్ షేక్‌సలీమ్, ఎంపీడీవో శివరామకృష్ణయ్య ప్రధానోపాధ్యాయుడు కోళ్ల రాంబాబు మొక్కలు నాటారు. ఆయా గ్రామాల్లో కూటమి నాయకులు, ఉద్యోగులు మొక్కలు నాటారు.